
కృష్ణతేజ సర్కిల్- శిలాతోరణం మార్గం వద్ద క్యూలో భక్తులు



కొండపై రద్దీ

వేసవి సెలవులు ముగింపునకు రావడం. వారాంతం కావడంతో శుక్రవారం నుంచే తిరుమల కొండపై భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ కృష్ణతేజ సర్కిల్ నుంచి రింగురోడ్డులోని శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వీరికి 16 గంటల దర్శన సమయం పడుతోంది. గదులు దొరక్క చాలామంది భక్తులు చెట్ల కింద, ఫుట్‌పాత్‌లపైనే సేదతీరుతున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

గొడుగు పట్టేవారు లేక..

15 నిమిషాలు ఆగిన గోదాదేవి ఊరేగింపు

గోవిందరాజస్వామి ఆలయంలో ఘటన



ఒకే గొడుగుతో నిలిచిఉన్న అమ్మవారి వాహనం

రెండో గొడుగు పట్టే వాళ్లు లేక.. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారి ఊరేగింపు 15 నిమిషాల పాటు నిలిచిపోయింది. వివరాలిలా ఉన్నాయి. ప్రతి శుక్రవారం సాయంత్రం అమ్మవారిని ఊరేగించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా రెండు గొడుగులు పట్టాలి. గొడుగులు పట్టే నలుగురిలో ముగ్గురు సెలవులో ఉన్నారు. దీంతో శుక్రవారం సాయంత్రం ఊరేగింపులో ఒకరే.. ఒక గొడుగు పట్టారు. రెండో గొడుగు లేకపోవడంతో అర్చకులు ఊరేగింపునకు నిరాకరించారు. దీంతో దాదాపు 15 నిమిషాల పాటు ఊరేగింపు ఆగింది. ఈ విషయం తెలిసి అధికారులు మరో వాహనబేరరు ద్వారా గొడుగు పట్టించడంతో వాహనసేవ ముందుకు సాగింది. ముగ్గురు సెలవులో ఉన్నప్పుడు మరొకరిని ఎందుకు ఏర్పాటు చేసుకోలేదంటూ విమర్శలు వచ్చాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తీరంలో నత్తల వేట

- గుల్లను.. మాంసాన్ని వేరుచేసి విక్రయం
- రోజుకు వేలల్లో చంపేస్తున్న వైనం
- పర్యావరణానికి ముప్పంటున్నా పట్టించుకోని అక్రమార్కులు



గోవిందపల్లిపాళెం సమీపంలో కాల్చేందుకు సిద్ధంగా ఉన్న నత్తగుల్ల

డబ్బులొస్తాయంటే చాలు.. దేనికైనా తెగబడుతున్నారా వైసీపీ నేతలు. బకింగ్‌హామ్ కెనాల్‌లో నత్తలను వేటాడుతున్నారు. నత్త గుల్లను.. మాంసాన్ని వేరుచేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. నెలగా ఊపందుకున్న ఈ అక్రమ వ్యవహారాన్ని అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

- కోట, ఆంధ్రజ్యోతి



కాల్చగా.. సున్నానికి సిద్ధంగా ఉన్న గుల్ల

కోట మండలం సిద్ధవరం ఎగువ గ్రామాల నుంచి బకింగ్‌హామ్ కెనాల్ ప్రారంభమై గోవిందపల్లిపాళెం ముఖద్వారం మీదుగా సముద్రంలోకి కలుస్తుంది. కాకినాడ నుంచి చెన్నై వరకు వెళ్లే ఈ బకింగ్ హామ్ కెనాల్‌లో బ్రిటీష్ కాలంలో జల రవాణా మార్గంగా ఉండేది. ప్రస్తుతం ఈ బకింగ్ హామ్ కెనాల్‌లో లక్షలాదిగా నత్తలు సంచరిస్తున్నాయి. కెనాల్‌లోనే గుడ్లుపెట్టి పొదిగి పిల్లలు కూడా ఉన్నాయి. ఈ నత్తలపై చిల్లకూరు మండలంలోని వరగరి గ్రామానికి చెందిన ఇద్దరు వైసీపీ నేతల కన్ను పడింది. గిరిజనులకు రోజు కూలీ ఎరచూపి రెండేళ్లుగా బకింగ్ హామ్ కెనాల్‌లోని నత్తలను ఏరేస్తున్నారు. ఇక, చెన్నై ప్రాంతం నుంచీ అప్పుడప్పుడు కొంతమంది వేటగాళ్లు వచ్చి ఈ కెనాల్‌లో నత్తలను జల్లెడ పడుతున్నారు. ఇలా.. వేల నుంచి లక్షలాది నత్తలను వలల ద్వారా పట్టుకుని.. ఒడ్డుకు చేర్చి బెంగళూరు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పలు రొయ్యల హేచరీలకు సరఫరా చేస్తున్నారు.

రొయ్యలకు ఆహారంగా నత్తమాంసం

కాలువ నుంచి బయటకు తీసిన నత్తలను చంపి.. గిరిజనుల చేత ఒలిపిస్తారు. గుల్ల నుంచి వేరుచేసిన నత్త మాంసాన్ని టన్నుల కొద్దీ మినీ వ్యాన్లలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పలు రొయ్యల హేచరీలతో పాటు చెన్నై, బెంగళూరుకు రవాణా చేస్తున్నారు. టన్ను నత్త మాంసం రూ.లక్షల్లో ఉంటుందని అంచనా. హేచరీలో ఉన్న తల్లి రొయ్యలకు ఈ నత్త మాంసాన్ని ఆహారంగా వేస్తారు. దీనివల్ల పిల్ల రొయ్య ఆరోగ్యవంతంగా పుడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లో రొయ్యల సాగు విస్తరిస్తూ ఇప్పుడిప్పుడే పుం జుకుంటుండగా హేచరీలకు నత్త మాంసం అవసరం కావడంతో అటు వైపుగా ఈ రవాణా జరుగుతోంది.

మిగిలిన గుల్లను పొడిచేసి..

అదేవిధంగా మాంసం తీయగా మిగిలిన నత్త గుల్లను బకింగ్ హామ్ కెనాల్ ఉన్న గోవిందపల్లి, గోవింద పల్లిపాళెం వద్ద గుంతలు తవ్వి.. అందులో వేసి కాలుస్తారు. ఇలా కాల్చిన గుల్లను బాగా పొడి చేసి వచ్చిన సున్నాన్ని టన్నుల లెక్కన రొయ్యల సాగు యజమానులకే విక్రయిస్తారు. ఈ నత్తగుల్ల సున్నం రొయ్యల గుంటల అడుగుభాగంలో చల్లితే రొయ్యలకు ఎంతో బలాన్ని ఇస్తుందని ఆక్వా టెక్నీషియన్లు చెబుతున్నారు. దీంతో ఆ వైసీపీ నాయకులు నత్తగుల్లల సున్నాన్ని రూ.వేలల్లో విక్రయాలు జరుపుతున్నారు.

నత్తలతో పర్యావరణానికి మేలంటున్నా..

నత్తలు ఉండడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలగకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయినా, నత్తలను వేటాడేస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం ఆరు నెలల వరకు ఆగిపోయి ఉంది. మళ్లీ నెల రోజులుగా సముద్ర తీర ప్రాంత గ్రామాల్లోని బకింగ్ హామ్ కెనాల్‌లో ఊపందుకుంది. కోట మండలంలోని పలు సముద్ర తీర ప్రాంతాల మీదుగా వెళ్లే బకింగ్ హామ్ కెనాల్‌లో నత్తల అక్రమ వేట యథేచ్ఛగా సాగిపోతోంది.



నత్తగుల్లను కాల్చేందుకు కెనాల్ ఒడ్డున తవ్విన గుంత



దివాకర్‌రెడ్డి దంపతులకు శ్రీవారి చిత్రపటం బహూకరిస్తున్న అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

తొలి ప్రాధాన్యం భక్తులకే!

- **టీటీడీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ప్రమాణం చేసిన తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి**

తిరుమల, మే 23 (ఆంధ్రజ్యోతి): తన తొలిప్రాధాన్యం తిరుమలకు వచ్చే భక్తులకేనని టీటీడీ ఎక్స్‌అఫీషియో సభ్యుడు దివాకర్‌రెడ్డి చెప్పారు. తుడా చైర్మన్‌గా నియమితుడైన ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ప్రమాణం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణం చేయించారు. రంగనాయక మండపంలో వేద ఆశీర్వచనం స్వీకరించారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తనకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తుడా ద్వారా ప్రజలకు మంచి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు శ్రీవారి ప్రతిష్ట మరింత పెరిగేలా విధులు నిర్వహిస్తానన్నారు. ప్రతిరోజు ఎంతోకొంత సమయం శ్రీవారి భక్తుల సౌకర్యాల కల్పనపైనే దృష్టిసారిస్తానన్నారు. కాగా, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ప్రమాణం చేయడానికి కుటుంబ సభ్యులతో కలిసి దివాకర్‌రెడ్డి శ్రీవారి మెట్టు నుంచి కాలిబాటన తిరుమలకు వెళ్లారు.

అది వైసీపీని సమాధి చేసిన రోజు

పార్లమెంటు మినీ మహానాడులో నేతల విమర్శ

తిరుపతిలో ఎన్టీఆర్ స్మారక భవనం ఏర్పాటు చేయాలని తీర్మానం



అమరవీరులకు సంతాపంగా మౌనం పాటిస్తున్న నేతలు

తిరుపతి, మే 23 (ఆంధ్రజ్యోతి): 'వెన్నుపోటు దినంగా జూన్ 4వ తేదిని జరుపుకోవాలని జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారు. కానీ, అది ప్రజలు మీ పార్టీని సమాధి చేసిన రోజనే విషయం గుర్తుపెట్టుకోండి' అని టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ వ్యాఖ్యానించారు. తిరుపతిలో శుక్రవారం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన పార్లమెంటు నియోజవకర్గ మినీ మహానాడు జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలో వైసీపీ ఉండదని జోస్యం చెప్పారు. వైజాగ్‌లో రూ.99కే ఎకరా ఇచ్చి ఉంటే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తామన్నారు. 15 ఏళ్ల పాటు చంద్రబాబు సీఎంగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందని దీపక్ రెడ్డి అన్నారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలు తీశారన్నారు. కడపలో జరిగే మహానాడుకు పెద్దఎత్తున తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీజీబీఏ చైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్, బొజ్జల సుధీర్, నెలవల విజయశ్రీ, టీటీడీ సభ్యురాలు పనబాక లక్ష్మి, శాప్ చైర్మన్ రవినాయుడు తీర్మానాలను బలపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, మునిరామయ్య, నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయకులు శ్రీధర్ వర్మ, కోడూరు బాలసుబ్రమణ్యం, పులుగోరు మురళి, రుద్రకోటి సదాశివం, శ్రీపతి బాబు, రెడ్డివారి గురవారెడ్డి, చిట్టిబాబు, చినబాబు, మహేష్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, కుమారమ్మ, ఊట్ల సురేంద్ర నాయుడు, మన్నెం శ్రీనివాసులు, కొట్టే హేమంత్, కృష్ణ యాదవ్, కరాటే చంద్ర, జయరామి రెడ్డి, శాంబోళ హరినాథ్, సతీష్ నాయుడు, పుష్పావతి, సుబ్బు యాదవ్, యశ్వంత్ రెడ్డి, ఆర్సీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మొదటగా పహల్గాం మృతులకు, వీరసైనికులకు, మృతిచెందిన పార్టీ కార్యకర్తలకు నివాళులర్పించారు.

తీర్మానాలివి

- తిరుపతిలో ఎన్టీఆర్ స్మారక భవనం ఏర్పాటు చేయాలి
- శరబయ్య శ్రీవారి పీఠం ఏర్పాటుచేయాలి
- బీసీ, కాపు, జగజ్జీవన్, అంబేడ్కర్ భవనాలు నిర్మించాలి
- ఈద్గా మైదానాన్ని వారికి పూర్తిస్థాయి హక్కులు కల్పించాలి
- టీటీడీ ఉద్యోగులు, జర్నలిస్టులకు నివాస స్థలాలు కేటాయించాలి
- పేదలైన కార్యకర్తల డేటా సేకరించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి
- వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకే మళ్లీ అవకాశం ఇవ్వాలి.

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD.
(A GOVT. OF ANDHRA PRADESH UNDERTAKING) O/O ZONAL OFFICE, APIIC LTD., PADMAVATHI NILAYAM, 7TH FLOOR, ROOM NO.701 TO 710, TIRUCHANUR- 517 503 EMAIL : ZM.TIR.APIIC@NIC.IN. CELL : 98489-33879

APIIC The Future is Here

'e' PROCUREMENT TENDER NOTICE
Tender Notice No.01,02 & 03/ZM-TPT/APIIC/2025-26, Dt:-24.05.2025
Zonal Manager, APIIC Limited, Tirupati invites bids for the following works:

01. Name of the work : Construction of RCC Drain at IHC Gajulamandyam, Gajulamandyam Village, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2024-25 (3rd Call). **ECV: 7,82,612.12**
02. Name of the work : Construction of Pipe Culvert at Industrial park Chinnapandur, Varadaiahpalem Mandal, Tirupati District under IALA for the year 2024-25 (2nd Call). **ECV: 4,24,845.00**
03. Name of the work: Providing Barbed wire fencing with precast RCC posts to open spaces at APIE-Tirupati, Tirupati District under IALA for the year 2024-25 (2nd Call). **ECV: 3,55,205.00**

Bid download starts Date : 24.05.2025 at 03.00 PM.
Last date for submission of Bids : 31.05.2025 upto 03.30 PM.
The details of tender notice and bid documents can be downloaded from website www.apeprocurement.gov.in

Sd/- ZONAL MANAGER, APIIC LTD., TIRUPATI



ఎందుకైనా మంచిదని..!

రుయాలో సిద్ధం చేసిన కొవిడ్ పరీక్షా కేంద్రం, పడకలు

తిరుపతి(వైద్యం), మే 23(ఆంధ్రజ్యోతి): విశాఖలో కొవిడ్ కేసు నమోదు కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కొవిడ్ కట్టడికి తిరుపతిలో ముందస్తుగా సన్నద్ధమవుతున్నారు. రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో కొవిడ్ కేంద్రాలను, ప్రత్యేక వార్డులను సిద్ధం చేశారు. జిల్లాలో కొవిడ్ లక్షణాలు లేవని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని వైద్యాధికారులు అంటున్నారు. అయితే, ముందు జాగ్రత్తలు, నిబంధనలు పాటించడం మంచిదని సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రుయాలో 20 పడకలతో ప్రత్యేక వార్డును సిద్ధం చేసినట్లు సూపరింటెండెంట్ రాధ చెప్పారు. జిల్లాలో లక్షణాలు లేకున్నా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల ప్రాంతం కావడంతో తిరుపతిలో కొవిడ్ పరీక్షా కేంద్రాలను, మందులను, సిబ్బందిని సిద్ధం చేశామని డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు.

చంద్రగిరి

ముందుకుపోని మురుగుతో ముప్పుతిప్పలు



పార్కు వీధిలో కాలువల్లో పేరుకుపోయిన మురుగునీరు

పాకాల, మే 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మురుగు కాలువలు అధ్వానంగా వున్నాయి. నిర్వహణ సరిగా లేక మురుగు నీరు సక్రమంగా పారడంలేదు. కొన్ని వీధుల్లో మురుగు కాలువలు నిర్మించినా నీరు దిగువ ప్రాంతానికి పారేలా అనసంధానించలేదు. దీంతో మురుగు నీరు కదలక, దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికలు వాపోతున్నారు. . న్యూకాలనీ, కమ్మవీధి, సత్యమ్మ గుడి వీధి, పొగతోట, బజారు వీధి, బందెలదొడ్డి వీధి, ధర్మరాజుల గుడి వీధి పరిసరాల్లో చాన్నాళ్ల క్రితం నిర్మించిన కాలువల స్థానంలో కొత్తవి నిర్మించాల్సిన అవసరముంది. రైల్వే గేటు నుంఇఆంజినేయస్వామి ఆలయం వరకు ఉన్న మెయిన్ రోడ్డులో డ్రైనేజి వసతి లేక కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పైనే వాడుకనీరు వదిలేస్తున్నారు. భారతంమిట్ట 9వ వీధిలో మురుగు కాలువలు అసంపూర్తిగా ఉన్నాయి. 10, 11వ వీధుల్లో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది కొరతతో నిర్వహణ సరిగ్గా జరగడంలేదరు. వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోయి దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

రంగనాథస్వామి రాజసం



హనుమంత వాహనంపై విహారం

తిరుచానూరు, మే 23(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టులోని ప్రసన్న రంగనాయకస్వామి ఆలయంలో వేడుకగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం రంగనాయక స్వామి హనుమంత వాహనంపై కొలువుదీరి గ్రామ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. మరో ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారికి దీపస్తంభాల కానుక



దీపస్తంభాలను అందజేస్తున్న రామకృష్ణ

తిరుచానూరు, మే 23(ఆంధ్రజ్యోతి): పద్మావతి దేవికి తిరుపతి నగరానికి చెందిన రామకృష్ణ రూ.లక్ష విలువైన 710 గ్రాముల బరువు గల వెండి దీపస్తంభాలను కానుకగా అందజేశారు. ఆలయంలో సూపరింటెండెంట్ రమేష్, అర్చకుడు బాబుస్వామి స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

అమ్మవారి దర్శనానికి భక్తుల రద్దీ



తిరుచానూరు, మే 23(ఆంధ్ర జ్యోతి): పద్మావతి అమ్మవారి దర్శనానికి శుక్రవారం భక్తులు బారులు తీరారు. వేకువజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొపి మూల మూర్తి అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవర్లకు నేత్రపర్వంగా తిరుమంజనం జరిగింది. సాయంత్రం తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. శుక్రవారం కావడంతో అలిమేలు మంగ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఎండ వేడిమి, ఉక్కపోతకు క్యూలైన్లలో అల్లాడిపోయారు. సర్వదర్శనానికి గంటపైగా పట్టింది. నిత్యాన్నదానం, లడ్డూ ప్రసాదాల కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

టీడీపీ సీనియర్ నేతకు వినీల్ పరామర్శ

చంద్రగిరి, మే 23(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ హేమాద్రినాయుడిని శుక్రవారం ఎమ్మెల్యే నాని తనయుడు వినీల్, డీసీఎంఎస్ చైర్మన్ సుబ్రమణ్యంనాయుడుతో కలిసి పరామర్శించారు. అనారోగ్యంతో తిరుపతిలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వినీల్ వెంట టీడీపీ నాయకులు బాలకృష్ణమూర్తి, దేశినేని నిరంజన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిక్షణ తరగతులు

పాకాల, మే 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక రామకృష్ణ మందిరం వద్ద ఆదివారం నుంచి నిర్మలానందస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా అభ్యాసకుడు ఎం.ప్రకాష్ తెలిపారు. ఉదయం 5-30 గంటల నుంచి 7 గంటల వరకు క్లాసులు జరుగుతాయన్నారు. ఆసక్తిగలవారు యోగా మ్యాట్ లేదా బెడ్‌షీట్ వాటర్ బాటిల్, టవల్ తీసుకురావాలని ఆయన కోరారు.

మద్యం షాపులు సమయ పాలన పాటించాలి



షాపుల ముందు తనిఖీ

చంద్రగిరి, మే 23(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మద్యం షాపులు, బారులు కచ్చితంగా సమయ పాలన పాటించాలని సీఐ ఫణీంద్ర స్పష్టం చేశారు. చిత్తూరు ప్రొహిబిషన్,ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన సిబ్బందితో సర్కిల్ పరిధిలోని 17 మద్యం షాపులు, ఒక బారును తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ షాపుల సమీప పరిసరాల్లో అక్రమంగా మద్యం విక్రయించినా, లూజు అమ్మినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. 21 ఏళ్ల లోపు వయసున్న వారికి మద్యం విక్రయించరాదన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎస్ఐలు గిరి, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్‌తో నైట్ బీట్

తిరుపతి(నేర విభాగం), మే 23 (ఆంధ్రజ్యోతి): అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలోని మంగళం ప్రాంతంలో అధునాతన మ్యాట్రిక్ థర్మల్ డ్రోన్ కెమెరాతో గురువారం రాత్రి నైట్ బీట్ నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో హైవే పక్కన ద్విచక్ర వాహనాలు ఆపిన వారిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి పోలీసు సైరన్ వేయడంతో వాళ్లు పరుగు తీశారు. సమయం దాటిన తరువాత నిర్మానుష ప్రాంతంలో ఆటోలో కూర్చుని మద్యం తాగుతున్న వారిని గుర్తించారు. పోలీసులను చూసి పరుగు తీయగా.. వెంబడించి పట్టుకున్నారు.

సైన్స్, ఆటిజం సెంటర్ ఏర్పాటు

ఏర్పేడు, మే 23(ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశా లలో విభిన్న ప్రతిభావం తులకు సైన్స్ ల్యాబ్, ఆటిజం సెంటర్‌ను ఏర్పాటు చేయ నున్నట్లు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్ చెప్పారు. మండలంలోని ఏర్పేడు జడ్పీ ఉన్న త పాఠశాల, పల్లం ఉన్నత పాఠశాలను ఆయన అధికా రులతో కలిసి పరిశీలించారు. మండలంలో పీఎంశ్రీలో భాగంగా పల్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ల్యాబ్, కిచెన్ గార్డెన్స్, అదనపు తరగతి గదుల నిర్మా ణాన్ని ఈనెల చివరికి పూర్తి చేయాలన్నారు. ఆకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎంఈవోలు ప్రేమలత, దయాకర్, హెచ్ఎంలు సునీత, ఆనంద్ పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి వాహనం వితరణ



కారు తాళాలు అందుకుంటున్న ఈవో

శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయా నికి నవయుగ కంపెనీ నిర్వాహకులు రూ.13.50 లక్షల విలువైన బొలేరో వాహనాన్ని వితరణ చేశారు. పరిశ్రమ నిర్వాహకులు శుక్రవారం ఆలయ అధికారులకు ఈ వాహనాన్ని అందజే శారు. ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

అదుపు తప్పితే అంతే సంగతులు

● ప్రమాదకరంగా తిరుపతి-పచ్చికాపల్లం మార్గం



గంగిరెడ్డిపల్లి- పీవీపురం మార్గాల్లో పైపులైను ఏర్పాటకు గాడి తీసి వదిలేశారిలా..

రామచంద్రాపురం, మే 23(ఆంధ్రజ్యోతి): తిరుపతి-పచ్చికాపల్లం ప్రధాన రహదారిపై ఎవరికి వారు ఇష్టానుసారంగా పైపులైన్ ఏర్పాటుకు గాడి తీసి రోజుల తరబడి వదిలేస్తుండటంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. 20రోజుల క్రితం తాగునీటి పైపులైను కోసం పీవీపురం మలుపు వద్ద 50 అడుగుల దూరం గాడి తీసి వదిలేశారు. గంగిరెడ్డిపల్లి సచివాలయం నుంచి చెత్త డంపింగ్‌యార్డు వరకు ఫర్లాంగ్ దూరం గాడి తీశారు. ఇక్కడ ప్రమాద సూచిక బోర్డులు గానీ, గాడిలో పడకుండా నియంత్రం చేందుకు కనీసం తాడు కూడా కట్టిన దాఖలాలు లేవు. రాత్రివేళ వాహనచోదకులు ఇందులో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. తిరుపతి నుంచి పచ్చికాపల్లం వరకు ప్రమాదకరమలుపులు ఉన్నాయి. గతంలో ప్రమాద సూచికబోర్డులు ఉండేవి. అవి తుప్పు పట్టినా కొత్తవి ఏర్పాటు చేయలేదు. గంగిరెడ్డిపల్లి,రామిరెడ్డిపురం, సంజీవరాయపురం, బలిజపల్లె, బాదూరు వద్ద ప్రమాద సూచికబోర్డులు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించాలన్సి స్థానికులు కోరుతున్నారు.

శ్రీవాణి టికెట్ల జారీకి శాశ్వత కేంద్రం

● మరో పదిరోజుల్లో అందుబాటు



సిద్ధమవుతున్న కేంద్రం

తిరుమల, మే23(ఆంధ్రజ్యోతి): శ్రీవాణిట్రస్టు టికెట్ల జారీకి శాశ్వత కౌంటర్ల కేంద్రం సిద్ధమవుతోంది. ట్రస్టుకు విరాళాలిచ్చే దాతలకు కరెంట్ బుకింగ్ ద్వారా వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను జారీ చేస్తున్న విషయం తెలిసిందే. తొలుత ఈ టికెట్ల ను అదనపు ఈవో కార్యాలయంలోనే ఇచ్చేవారు. రద్దీ పెరుగుతున్న క్రమంలో కౌంటర్‌ను అదనపు ఈవో కార్యాలయం వెనుకభాగంలోకి మార్చారు. అయినప్పటికీ రద్దీ తగ్గకపోవడం, భక్తులు క్యూలైన్లలోనే నిలబడి ఎండకు, వానకు ఇబ్బందులు పడటాన్ని టీటీడీ అధికారులు గుర్తించారు. దీంతో శ్రీవాణి టికెట్ల జారీకి అన్నమయ్య భవనానికి సమీపంలోని హెచ్‌వీడీసీ వద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా విశాలమైన భవనంలో పలు సౌకర్యాలను కల్పిస్తున్నారు. మరో పదిరోజుల్లో దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

చక్రతీర్థంలో పరిశుభ్రత పెరగాలి : టీటీడీ ఈవో



అధికారులకు సూచనలిస్తున్న ఈవో శ్యామలరావు

తిరుమల, మే23 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఈవో శ్యామలరావు శ్యామలరావు తిరుమలలోని సహజశిలాతోరణం, చక్రతీర్థాలను శుక్రవారం పరిశీలించారు. తన తనిఖీల్లో భాగంగా పార్కింగ్, శుభ్రత వంటి వివిధ అంశాలపై పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. చక్రతీర్థంలోని కొండల్లో చెక్కిన సుదర్శన చక్రత్తాళ్వార్, నరసింహస్వామి, ఆంజనేయస్వామి ప్రతిమలను, అక్కడే వెలసిన శివుని సన్నిధానాన్ని పరిశీలించారు. చక్రతీర్థంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవోతో పాటు ఆరోగ్యశాఖ డిప్యూటీఈవో సోమన్ నారాయణ, ఆరోగ్య అధికారి మధుసూదన్, టీటీడీ అటవీశాఖ అధికారులు ఉన్నారు.

ఈత సరదా ప్రాణం తీసింది

ముక్కల చెరువులో ముగ్గురు చిన్నారుల మునక

బాలిక మృతి - కోలుకుంటున్న ఇద్దరు



లావణ్య(ఫైల్‌ఫొటో)



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్తీక్

శ్రీరంగరాజపురం, మే 23 (ఆంధ్రజ్యోతి): ఈతకెళ్లిన ఓ బాలిక మృతి చెందింది. ఇద్దరు చిన్నారులు ఆస్పత్రి పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా పొన్నైకి చెందిన లావణ్య(12) వేసవి సెలవులు కావడంతో ఎస్ఆర్‌పురం మండలంలోని 50బసివిరెడ్డిపల్లెలో ఉన్న మేనత్త లత ఇంటికి వచ్చింది.

శుక్రవారం మధ్యాహ్నం లత తన పిల్లలు కార్తీక్(12), పల్లవి(9)తో పాటు అన్న కూతురు లావణ్యను తీసుకుని సమీపంలో ఉన్న ముక్కలచెరువులో చేపలు పట్టడానికి వెళ్లింది. ఆమె చేపలు పడుతుండగా, పిల్లలు చెరువులో సరదాగా ఈత నేర్చుకుంటున్నారు. ప్రమాదవశాత్తూ కాలుజారి చెరువులో పడి ముగ్గురూ మునిగిపోయారు. గమనించిన లత ఆ ముగ్గురినీ బయటకు తీశారు. స్పృహ కోల్పోయిన వారిని 108 అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే లావణ్య మృతి చెందగా, కార్తీక్, పల్లవికి చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరూ కోలుకుంటున్నారని సమాచారం. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'రాజీనామా చేస్తాం ఓడించగలరా?'



మాట్లాడుతున్న చంద్రమోహన్‌రెడ్డి

తిరుపతి (ఎంఆర్‌పల్లె), మే 23(ఆంధ్రజ్యోతి): తాము గేట్లు తెరిస్తే తిరుపతి రూరల్ ఎంపీటీసీలంతా వచ్చేసుంటారని ఎమ్మెల్యే పులివర్తి నానీ వ్యాఖ్యానించడం సరికాదని ఎంపీపీ చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు మాధవరెడ్డి, యశోదలు ఖండించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము పదవులకు రాజీనామా చేస్తామని, చేతనైతే ఓడించాలని సవాలు విసిరారు. తమ సవాల్‌ను స్వీకరించాలని వారు డిమాండ్ చేశారు.

నేడు డయల్ యువర్ టీటీడీ ఈవో

తిరుమల, మే23(ఆంధ్రజ్యోతి): తిరుమలలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరుగనుంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు, సూచనలు, ఫిర్యాదులపై టీటీడీ ఈవో శ్యామలరావుతో నేరుగా ఫోన్‌లో మాట్లాడవచ్చు. దీని కోసం భక్తులు 0877 2263261 నెంబరును సంప్రదించాల్సి ఉంటుంది.

తిరుమలలో రెండు పాముల పట్టివేత



దుకాణంలో పట్టుబడిన పాము

తిరుమల, మే23 (ఆంధ్ర జ్యోతి): తిరుమలలో శుక్రవారం రెండు పాములను పట్టుకుని అడవిలో విడిచిపెట్టారు. రాజేంద్ర ప్రసాద్ అతిథిగృహంలోని 5వ నెంబరు గదిలోకి ఐదు అడుగుల పొడవైన నాగు పాము ప్రవేశించింది. గదిని శుభ్రం చేసే సిబ్బంది గుర్తించి భాస్కర్‌నాయుడుకి సమాచారమిచ్చారు. ఆయన పామును పట్టుకుని అడవిలో విడిచిపెట్టారు. పాపవినాశనం తీర్థం వద్ద మొదటి దుకాణంలోకి ఆరు అడుగుల పొడవైన నాగుపామును పట్టుకుని అడవిలో విడిచిపెట్టాడు.



చంద్రబాబు నూతన గృహం





భోజనాలకోసం సిద్ధమైన టెంట్‌లు

నారావారి ఆహ్వానం!

రేపే సీఎం చంద్రబాబు గృహప్రవేశం

● నేడు కుటుంబంతో కుప్పం రాక

● నియోజకవర్గ ప్రజలకు విందు భోజనం

కుప్పం, మే 23 (ఆంధ్రజ్యోతి): నారావారి ఆహ్వానం అందుకున్నారు కుప్పం నియోజకవర్గ ప్రజలు. స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారంనాడు జరగనున్న తన గృహ ప్రవేశానికి సోషల్ మీడియా ద్వారా టీడీపీ కార్యకర్తలకు, ప్రజలకు శుక్రవారమే ఆహ్వానం పంపారు. శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ పరిధిలోని శివపురం సమీపంలో చంద్రబాబు సొంత ఇల్లు నిర్మించుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఇంటి నిర్మాణం పూర్తైపోయి గృహ ప్రవేశానికి రంగం సిద్ధమైంది. ఆదివారం ఉదయం 10 గంటలకు గృహప్రవేశానికి ముహూర్తం నిర్ణయించారు. డిజిటల్ ఆహ్వాన పత్రికలను కుప్పం నియోజకవర్గ ప్రజలందరికీ అందేలా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'నా ప్రాణ సమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఇదేనా నూతన ఇంటి గృహప్రవేశ ఆహ్వానం. శివపురం వద్ద నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ వేడుకకు మిమ్మల్ని మరియు మీ కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానిస్తున్నాను.' అంటూ డిజిటల్ ఆహ్వాన పత్రికలో సాదరంగా ఆహ్వానం పలికారు చంద్రబాబు దంపతులు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లోనూ శనివారం సాయంత్రానికి లేదా రాత్రి వేళకు కుప్పం చేరుకోనున్నారు. ఆయన కుటుంబ సభ్యులైన నారా భువనేశ్వరి. లోకేశ్, బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ అంతకంటే ముందే కుప్పం చేరుకునే అవకాశం ఉంది. వీరంతా కుప్పంలోనే బసచేసి 25వ తేదీ అంటే ఆదివారం ఉదయం 10 గంటలకు గృహప్రవేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులతో సహా కుటుంబ సభ్యులందరూ ఆ రాత్రికి సొంత గృహంలోనే నిద్ర చేస్తారు.26వ తేదీ ఉదయం కుప్పంనుంచి అమరావతి బయలుదేరి వెళ్తారు. ప్రస్తుతానికి అనధికారికంగా నిర్ణయించిన షెడ్యూల్ ఇది. ఈ షెడ్యూల్‌లో స్వల్ప మార్పుచేర్పులు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు.

10-20 వేలమందికి భోజనాలు

చంద్రబాబు గృహప్రవేశం సందర్భంగా 25వ తేదీ మధ్యాహ్నం నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, ప్రజలందరికీ విందు భోజనాలు పెట్టాలని నిర్ణయించారు. 'తప్పకుండా అందరూ విచ్చేసి, విందు స్వీకరించి ఆశీర్వదించవలసినదిగా కోరి ప్రార్థిస్తున్నాను.' అంటూ డిజిటల్ ఆహ్వాన పత్రికలో ప్రత్యేకంగా మరీ ముద్రించారు. కొన్ని ఆహ్వాన పత్రికలను ముద్రించారు కూడా. వీటిని శుక్రవారం సాయంత్రం అక్కడక్కడా టీడీపీ నాయకులు గ్రామాలలో ప్రజలకు పంచిపెట్టారు. సుమారు 10-20 వేల మందిదాకా భోజనాలకు వస్తారని పార్టీ, అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. నూతనంగా నిర్మించిన ఇంటివద్ద అందుకు తగిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. వీవీఐపీలు, వీఐపీలు, సాధారణ ప్రజలకు వేర్వేరుగా టెంట్లు సిద్ధం చేస్తున్నారు. బఫే పద్ధతిలో ఎక్కడికక్కడ ప్రత్యేకంగా క్యాటరింగ్ సిబ్బంది వడ్డించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



కేడీ పల్లెలో ఆహ్వాన పత్రికలు పంచుతున్న టీడీపీ నేతలు

ఈ భోజనాల హడావుడి అంతా ఇంటి బయటే విశాలమైన ఆవరణలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. గృహప్రవేశం నాడు సాధారణ ప్రజలకు ఇంట్లోకి ప్రవేశం ఉంటుందా? లేదా? అన్న విషయంలో ఇంకా ఒక స్పష్టత రాలేదు. సాధారణ ప్రజలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇంటి లోపలికి అనుమతిస్తారని, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఓచోట కూర్చుని వారి ఆశీర్వాదాలు స్వీకరించి పలకరిస్తారని అంటున్నారు. అయితే దీనిపై ఇప్పటి దాకా స్పష్టత లేదు.

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

చంద్రబాబు గృహప్రవేశ కార్యక్రమం పూర్తిగా ప్రైవేటు కార్యక్రమమని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న, రాష్ట్ర ముఖ్యమంత్రి కాబట్టి ఆయన కుప్పం పర్యటన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ స్వయంగా తెలుసుకుంటున్నారు. వీరిద్దరూ శుక్రవారం కుప్పం వచ్చారు. శివపురం వద్ద గృహప్రవేశానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా చర్యలు, రూట్ మ్యాప్, జనాల రాకపోకలు వంటి అన్ని అంశాలనూ పరిశీలించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా దిగుతారని ప్రస్తుతం అనుకుంటున్నారు. అందుకని అక్కడ ఏర్పాట్లను సైతం పర్యవేక్షించారు. వికోట నుంచి కుప్పం వరకు రోడ్డుపక్కన ఉన్న చెట్లు, పొదలను తొలగించాలని, పారిశుధ్య నిర్వహణ చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన మార్గమంతటా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు భద్రతా చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని అధికార యంత్రాంగాన్ని కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. పార్కింగ్ ఏరియాను కూడా పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ నందకిశోర్, పీఆర్ ఎస్ఈ చంద్రశేఖర రెడ్డి, డీఎస్పీ పార్థసారథి,ఆర్డీవో శ్రీనివాస రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏకుదారం పుస్తకావిష్కరణ

తిరుపతిరూరల్, మే 23(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్‌పల్లెలోని యూత్ హాస్టల్‌లో శనివారం సాయంత్రం 5 గంటలకు ఏకుదారం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని రచయిత ఆర్‌సీ కృష్ణస్వామిరాజు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అధ్యాపకులు, సత్యసాయి జిల్లాకు చెందిన రచయిత డాక్టర్ బి.నాగశేషు రచించిన ఈ పుస్తకాన్ని ఎస్వీయూ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ పీసీ వెంకటేశ్వర్లు ఆవిష్కరిస్తారని తెలిపారు. భాషాభిమానులు, కవులు, రచయితలు, చరిత్రకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇతర వివరాలకు 9393662821, 9848373736లను సంప్రదించాలని కోరారు.

స్విమ్స్ ఉద్యోగులకు అన్యాయం జరగనివ్వం

తిరుపతి(ఎంఆర్‌పల్లె), మే 23(ఆంధ్రజ్యోతి): స్విమ్స్ ఉద్యోగులకు అన్యాయం జరగనివ్వమని బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శీనప్ప అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ స్విమ్స్‌లో 570 పోస్టుల భర్తీకి రానున్న నోటిఫికేషన్ ద్వారా పాతికేళ్లుగా ఇక్కడ పనిచేసే వారికి అన్యాయం జరుగుతుందన్నారు. వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. పదేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న ఉద్యోగులకు టైంస్కేల్ అమలు చేయాలన్నారు. టీటీడీ ఆస్పత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ స్విమ్స్ ప్రెసిడెంట్ హేమారాణి, స్వర్ణలత, ఓంనాథరెడ్డి పాల్గొన్నారు.

రేపు ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

తిరుపతి(ఎంఆర్‌పల్లె), మే 23(ఆంధ్రజ్యోతి): రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం, తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు తిరుపతిలోని బాలాజీకాలనీ జ్యోతీరావ్‌పూలే విగ్రహం నుంచి టౌన్‌క్లబ్ ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణాపురం ఠాణా మీదుగా నాలుగుకాళ్ల మండపం వరకు తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు పాల్గొనాలని కోరారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న విశ్వనాథరెడ్డి, విశ్వచందన్‌రెడ్డి

తిరుపతి(విద్య), మే 23(ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయాల్లో 2025-26వ సంవత్సరానికిగాను ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఆర్.మనీషా, కె.ముని రూపేష్, ఎ.సంతోష్ పరాశర్, ఎన్. లాస్య చరిత, జె.పూర్ణ సాయిరెడ్డి, రామ్‌తేజ, హరిత, లోకేశ్వరి, భావన, కావ్య 11వ తరగతిలో సీట్లు సాధించారని చెప్పారు. 6, 9 తరగతుల ప్రవేశ పరీక్షలో విక్రమ్, గోపిక, జీవన్‌సాయిరెడ్డి, శరత్‌చంద్ర, నవదీప్‌యాదవ్, జాహ్నవి, జశ్వంత్, మిథున్ మిహాల్, నితీష్ సాయి, సోహిని, అభ్యుదయి, సోహిత్ తదితరులతోపాటు 47 మంది సీట్లు సాధించినట్లు చెప్పారు.

నాణ్యమైన విద్యుత్ కోసం బ్రేకర్ల ఏర్పాటు



బ్రేకర్లను ప్రారంభిస్తున్న ఈఈ చంద్రశేఖరరావు

తిరుపతి (ఆటోనగర్), మే 23 (ఆంధ్రజ్యోతి): తిరుపతి టౌన్ డివిజన్‌లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి 33-11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో నూతనంగా బ్రేకర్లు ఏర్పాటు చేశామని ఈఈ చంద్రశేఖరరావు తెలిపారు. శుక్రవారం తిరుచానూరు తోళప్ప గార్డన్, తిరుపతిలోని శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లలో రూ.87లక్షల వ్యయంతో బ్రేకర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్త ఫీడర్లు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. దీంతో సరఫరాలో అంతరాయం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జయప్రకాష్ పాల్గొన్నారు.

తిరుపతి

బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోండి

నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మౌర్య

తిరుపతి, మే 23(ఆంధ్రజ్యోతి) : తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగర కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఇప్పటివరకు ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించామని, వాటి వివరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. బీఎల్వోలు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వారి వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను కోరారు. మార్పులు, చేర్పులు కూడా సూచించాలన్నారు. అలాగే గడువు లోపు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా యత్నం

అడ్డుకున్న రెవెన్యూ అధికారులు





కబ్జాదారులు ఏర్పాటు చేసిన రాతి స్తంభాల కంచె - కంచెను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది

తిరుపతి అర్బన్, మే 23(ఆంధ్రజ్యోతి): నగరశివారు ప్రాంతమైన మంగళం పరిధిలో రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించారు. స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అడ్డుకున్నారు. తిరుమలనగర్ గ్రామ సచివాలయం పరిధి చెన్నాయిగుంట గ్రామ లెక్కదాఖల, సర్వే నెంబరు 226లో 5.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిపై కన్నేసిన కొందరు ప్రైవేటు వ్యక్తులు దశలవారీగా ఆక్రమించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. రాత్రికి రాత్రే రాతిస్తంభాలను ఆ స్థలంలో దించారు. 72సెంట్ల భూమి చుట్టూ గుంతలు తీసి రాతికూసాలను నిలబెట్టారు. స్థానికులు గమనించి రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేశారు. స్పందించిన వీఆర్వో ప్రసాద్ అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. భూమికి సంబంధించి హక్కు పత్రాలు చూపాలని కోరడంతో వారి నుంచి సమాధానం లేదు. ఈ విషయం అర్బన్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి దృష్టికి వెళ్లింది. ఆమె ఆదేశాలతో వీఆర్వో ప్రసాద్ బృందం రాతిస్తంభాలను కూల్చివేశారు. ఎవరైనా మళ్లీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.

ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేయాలి



మంగళం డిపో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం

తిరుపతి(ఆర్టీసీ), మే 23(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.దామోదరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రైవేటు కల్యాణ మండపంలో మంగళం డిపో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తిరుగుతున్న బస్సుల్లో కాలం చెల్లినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయంతో కొత్తవి ప్రవేశపెట్టాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను దశలవారీగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈయూ రాష్ట్ర నాయకులు ఈ.ఆర్.కుమార్, కె.అర్జున్, ఎ.మురగమ్మ, జిల్లా గౌరవాధ్యక్షుడు టి.సత్యనారాయణ, అధ్యక్షుడు జి.ఆర్.చంద్ర, కార్యదర్శి వి.మస్తాన్, సతీష్‌నాయుడు పాల్గొన్నారు.

మంగళం డిపో నూతన కార్యవర్గం

మంగళం డిపో ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా బి.శేషాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.ఎస్.వాసులు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్లుగా ఎం.ఎస్.రెడ్డి, ఎం.మోహన్‌నాయుడు, కార్యదర్శిగా టి.వి.బాబు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.చిరంజీవి, ప్రచార కార్యదర్శిగా బి.బాలాజీ, ట్రజరర్‌గా జి.విశ్వనాథ్, అసిస్టెంట్ సెక్రటరీగా డి.రేఖతో పాటు మరో ముగ్గురు చొప్పున ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీలు మొత్తం 18 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దీపక్‌రెడ్డికి ఘన స్వాగతం



దీపక్‌రెడ్డితో నవీన్‌కుమార్‌రెడ్డి, భువన్‌కుమార్‌రెడ్డి

తిరుపతి(జీవకోన), మే 23(ఆంధ్రజ్యోతి): తిరుపతి పర్యటన నిమిత్తం వచ్చిన సిడాప్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఇన్‌చార్జి గునిపాటి దీపక్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో వారి నివాసానికి దీపక్‌రెడ్డి శుక్రవారం వెళ్లారు. తిరుపతిలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత, తిరుపతి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్‌కుమార్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కోడూరు బాలసుబ్రహ్మణ్యం, టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్లు బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఆనంద్‌యాదవ్, మునిరామయ్య, నాయకులు బుల్లెట్ రమణ, కృష్ణయాదవ్, మధు, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రుయా సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్‌పై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), మే 23 (ఆంధ్రజ్యోతి): రుయా ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్, పరికరాలపై కలెక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. సెంటర్‌కు కావాల్సిన పరికరాలు, ఖర్చుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ పరికరాల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. సెంటర్‌లో డిప్యూటేషన్‌పై ల్యాబ్ టెక్నీషియన్ విధులు కేటాయించాలని జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్‌ను ఆదేశించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో సుమారు 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే రోగులకు సంబంధించిన పరీక్షలు అన్నీ ఈ సెంటర్లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవిప్రభ తదితరులు పాల్గొన్నారు.

జేమ్స్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

తిరుపతి రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి): దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ జిల్లాల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఎమ్మార్‌పల్లెలోని యూత్ హాస్టల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, రాజ్‌కుమార్, మునీంద్రనాయక్, సరస్వతమ్మ, అరుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత విద్యార్థిపై దాడి కేసును ఈ నెల 16న నమోదు చేసినా ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల బాధితులకు న్యాయం జరగడంలేదని ఆరోపించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. సభ్యులు శేషాద్రి, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరలక్ష్మి, గంగాధర్, చిరంజీవి, నాగలక్ష్మి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ బీఆర్క్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం



తిరుపతి(విద్య), మే 23(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ బీఆర్క్ పేపర్-2 ఫలితాల్లో తిరుపతి నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని డీజీఎం కొండలరావు తెలిపారు. ఓపెన్ క్యాటగిరీలో ఎం.భానుచరణ్‌రెడ్డి 54వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 3వ ర్యాంకు, శశాంక్‌రెడ్డి 58వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 4వ ర్యాంకు, హిమేష్‌రాఘవ చంద్ర 59, ఓబీసీ విభాగంలో 11వ ర్యాంకు, హుమా ఫాహిదా 67, విశాల్ చౌదరి 578, పునీత్ శేఖర్‌రెడ్డి 873 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని వెల్లడించారు. అలాగే వెయ్యి లోపు 6 ర్యాంకులు, 5 వేలలోపు 8, 10 వేలలోపు 11 ర్యాంకులు ఓపెన్ కేటగిరీలో సాధించారని వెల్లడించారు. విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సురేష్, ఐఐటీ ఫ్యాకల్టీ విజయకుమార్, అభిషేక్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఏజీఎం గోపిచంద్ అభినందించారు.

నడక వేళ.. నగలు భద్రం

వాకింగ్ చేస్తున్న వృద్ధులు, మహిళలకు పోలీసుల హెచ్చరిక

తిరుపతి(నేరవిభాగం), మే 23(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఇటీవల చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. మొన్న ఒక టీచర్ నడచుకుంటూ వెళుతుండగా అతని మెడలో ఉన్న బంగారు చైను లాక్కొని పరారయ్యారు. తాజాగా బైరాగిపట్టెడ పార్కులో వాకింగ్ చేస్తున్న మహిళ మెడ నుంచి 28 గ్రాముల చైన్‌ను ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి లాక్కున్నారు. 10 రోజుల వ్యవధిలో రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వాకింగ్ చేసేవారు చైన్ స్నాచర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌ల వద్దకు వెళ్లి ఈ మేరకు ప్రచారం చేస్తున్నారు. మహిళలు నగలు కప్పే విధంగా బట్టలు ధరించాలని సూచిస్తున్నారు. వాకింగ్ చేస్తున్న చోట అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలను నివారించవచ్చునని చెబుతున్నారు. మరో వైపు సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండు నెలల వ్యవధిలో తిరుపతిలో 80 కెమెరాలు ఏర్పాటు చేశారు. చైన్ స్నాచర్లుగా అనుమానిస్తున్న కొందరిని ఇప్పటికే అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



రైల్వేస్టేషన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది

తిరుపతి(సెంట్రల్), మే23 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు ఇళ్లతో పాటు ఎక్కడికి వెళ్లినా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్ మేనేజరు డాక్టర్ కె.చిన్నరెడ్డెప్ప సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం పారిశుధ్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగం అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి



అన్న క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటున్న మౌర్య

తిరుపతి, మే 23(ఆంధ్రజ్యోతి) : అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. నగరంలోని అన్న క్యాంటీన్లను, తిమ్మినాయుడు పాలెం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. నగరంలోని నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తిమ్మినాయుడు పాళెం ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసీపీ మూర్తి, డీఈ రమణ ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి(ఆటోనగర్), మే 23 (ఆంధ్రజ్యోతి): తిరుపతి విద్యుత్ టౌన్ డివిజన్ పరిధిలోని ఈస్ట్, మాధవనగర్, మంగళం రూరల్ సెక్షన్ల పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపు పనుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ డివిజన్ ఈఈ చంద్రశేఖరరావు తెలిపారు. భవానీనగర్, టీటీడీ ఏడీ బిల్డింగ్, మాస్క్ రోడ్డు, పి.వి.నగర్, గాయత్రినగర్, గాంధీపురం, శ్రీనగర్, తిరుమలనగర్, శ్రీనగర్ కాలనీ, భవానీనగర్ కూడలి సమీప ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

తుడా అప్రూవల్ ప్లాట్లు
తిరుపతి టు నాయుడుపేట నేషనల్ హైవే దగ్గర, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు మరియు ఫామ్ హౌస్ ప్లాట్లు అంకణం రూ. 10 వేలు మాత్రమే. డైరెక్ట్ ఓనర్. కె.వెంకటాద్రి, ఎం.డి., సెల్ : 99085 37563
AJT - 1259

WANTED
Wanted Front Office Manager, Account Manager, Room Boys, Hotel Sunil Krishna, Old Tiruchanoor Road, Tirupati, Cell: 80999 80999, 88866 02345
AJT-215565

PLOT FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవ్డ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర 8096783848.
AJT - 1240

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిజిష్టర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237564

LEASE/ RENT
COMMERCIAL BUILDING for Lease/ Rent 6426 Sq.Ft.. Near Ramanuja Circle, Tirupati. Cell: 98850 85025
AJT - 1219

CHANGE OF SURNAME
I, Attikayala Subramanyam (Old Name) S/o Atthikayala Muni Ramaiah, R/o D.No:3-9, Subbaiah Colony, Avilala, Tirupati (Rural), 517507, Tirupati District, Andhra Pradesh. I declared that I have changed my Surname as ATTHIKAYALA SUBRAMANYAM (NEW NAME).
AJT-1258

CHANGE OF NAME
I, Muddireddygari Damodaram Reddy S/o Muddireddygari Narayana Reddy, D.No:22-6-54, MDR Palace, Akkarampalli, Tirupathi Dist., A.P - 517501. I have Changed my Name to MUDDIREDDYGARI DAMODARA REDDY, S/o Muddireddygari Narayana Reddy (New Name). Henceforth I will be Known as MUDDIREDDYGARI DAMODARA REDDY.
AJT-1257

WANTED
తిరుపతి, ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు స్త్రీలు కావలెను. అర్హత 10th క్లాస్ ఆ పైన ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎయిర్ బైపాస్ రోడ్డు. ఆకర్షణీయమైన జీతం సంప్ర. : 97031 44467, 97031 44468.
AJT - 239859

PLOT FOR SALE
చంద్రగిరి టౌన్‌లో, తుడా అనుమతి పొందిన స్వర్ణముఖి నగర్‌లో 2736 చదరపు అడుగుల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. : 72004 71656
AJT - 4610

CHANGE OF NAME
★ I, PULAKURTHI KIRAN KUMAR S/o. P. MURALIDAR R/o. 6-33/2, B.D. STREET, PAKALA, CHITTOOR, A.P-517112 Changed my name to P KIRANKUMAR AJH-003188

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, టట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

GAURANGA SCHOOL
WANTED TEACHERS FOR ALL SUBJECTS
Invites applications from passionate and competent educators, who are bright and motivated and committed teaching for Primary Classes (Nursery to VII Standard)
Eligibility Criteria: Any Degree/B.Ed./PG with good English communication skills with 2 years of teaching experience.
Salary: No bar for a right candidate.
The Candidates with right skills may send their softcopy applications along with your latest passport size photograph to the below mentioned on or before 30th May 2025.
Admissions open
SV Nagar, Srinivasa Mangapuram Road, Tirupati.
email : gaurangaschool@gmail.com. Whatsapp : 8309951882

శుభస్వీకరణ



జననం 10-08-1951
మరణం 15.05.2025
కీ॥శే॥ శ్రీ రాయపాటి శ్రీనివాసులు నాయుడు గారు
NSS Co-Ordinator, S.V.University(Retd)
మంచికి మారుపేరుగా నిలిచి, ప్రేమానురాగాలు పంచి, మా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మా తండ్రిగారైన శ్రీ రాయపాటి శ్రీనివాసులు నాయుడు గారు తేది:15.05.2025న గురువారం స్వర్గస్తులైనారు.
కర్మక్రియలు :- తేది: 25.05.2025 (రేపు) ఉ.10.00 గం॥లకు ఆదివారం తిరుపతి, కరకంబాడి రోడ్డులోని గోవిందధామం నందు కర్మక్రియలు జరుగును.
ఇట్లు : కుటుంబసభ్యులు
గమనిక: కర్మక్రియల అనంతరం జరుగు కార్యక్రమాలు లక్ష్మీనారాయణ నగర్, తాటితోపు, చంద్రగిరి రోడ్డు, తిరుపతిలోని మా స్వగృహం నందు జరుగును. సెల్: 9440271109

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షల విరాళం



తిరుమల, మే23(ఆంధ్ర జ్యోతి): టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.17 లక్షలు విరాళంగా అందింది. హైదరాబాద్‌కు చెందిన పవరొమెక్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండీ సత్యరోహిత్ ఈ విరాళాన్ని అందజేశారు. రంగనాయక మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి దాత విరాళం డీడీని అందజేశారు. వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఒక పూట మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు వినియోగించాలని దాత కోరారు.

అదనపు ఈవోకు డీడీ అందజేస్తున్న దాత సత్యరోహిత్

'ఘాటు' రోడ్డుగా మార్చేస్తే ఎలా?






తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘాట్‌లో మద్యం సీసాలు, గుట్కా ప్యాకెట్లు కనిపిస్తున్నాయి. ఈ క్షేత్రంలో మద్యం, మాంసం, పొగాకు ఉత్పత్తులు నిషేధం. వీటిని అలిపిరి వద్ద తనిఖీల్లోనే గుర్తించి అడ్డుకోవాలి. అక్కడి భద్రతా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తరచూ నిషేధిత వస్తువులు కొండకు వస్తూనే ఉన్నాయి. ఈక్రమంలోనే మొదటి ఘాట్‌రోడ్డులో పలు చోట్ల ఖాళీ మద్యం సీసాలు, వాడేసిన గుట్కా ప్యాకెట్లు, సిగరెట్ ప్యాకెట్లు ఉండటం భక్తులను ఆవేదనకు గురిచేస్తోంది. ఈమార్గంలో మరమ్మతు పనులు చేస్తున్న కొందరు కార్మికులే వీటిని వాడుంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

సర్వదర్శనానికి 16 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లోని 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం: రూ.3.74 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 72,579

తలనీలాలు సమర్పించినవారు: 34,067



'శ్రీవారి సేవ'ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేలా టీటీడీ చర్యలు చేపట్టింది. ఆరు నెలలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చాక సేవకులకు అవకాశం కల్పించాలని భావిస్తోంది. తద్వారా భక్తులకు మరింత బాధ్యతగా సేవలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

శ్రీవారి సేవకు ప్రత్యేక శిక్షణ

- ఆ తర్వాతనే సేవకులుగా అవకాశం
- ప్రణాళిక రూపొందిస్తున్న టీటీడీ

శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో 2000 నవంబరు 1న టీటీడీ 'శ్రీవారిసేవ'ను ప్రారంభించింది. 195 మందితో ప్రారంభమైన ఈ సేవలో ఇప్పటివరకు 16 లక్షల మంది పురుషులు, మహిళలు పాల్గొన్నారు. ఇప్పుడు వివిధ విభాగాల్లో రోజుకు 2,500 మంది సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వచ్చే శ్రీవారి సేవకుల్లో 10 శాతం పాతవారుంటే.. 90 శాతం కొత్తవాళ్లు. ఈక్రమంలో సేవలు అందించే విధానంలో కొన్ని లోపాలు ఎదురవుతున్నట్టు తమ పరిశీలనలో అధికారులు గుర్తించారు. రానున్న రోజుల్లో 50 శాతం చొప్పున కొత్త, పాత వారికి సేవ చేసే అవకాశం కల్పించాలని టీటీడీ భావిస్తోంది. ఇందులో భాగంగానే ఎలాంటి సమయ నిబంధన లేకుండా త్వరలో ఓపెన్ రిజిస్ట్రేషన్ ప్రారంభించాలనే యోచనలో ఉంది. సేవకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఆరు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని భావిస్తోంది. దీనికి తిరుపతితో పాటు మండల, జిల్లాస్థాయిల్లో ప్రత్యేక శిక్షకులతో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇలా శిక్షణ పొంది సేవకు వచ్చేవారికి తిరుమలలోని పలు విభాగాల్లో సేవ చేసే అవకాశం కల్పిస్తారు. వీరికి సీనియర్లుగా ఉన్న సేవకులను గ్రూప్‌లీడర్‌గా ఏర్పాటు చేస్తారు. వీరు పర్యవేక్షకులుగా ఉంటూ సేవకుల పనితీరును పరిశీలించి రికార్డు చేస్తారు. మెరుగైన సేవలు అందించే వారి ఆధార్ సహా పూర్తివివరాలను టీటీడీ డేటాబేస్‌లో నమోదు చేస్తారు. ఇలా కొంతకాలం నిర్వహిస్తే శ్రీవారి భక్తులకు సేవకుల ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని టీటీడీ భావిస్తోంది. మరోవైపు ప్రస్తుతమున్న ఏడు రోజుల సేవే కాకుండా నెల, మూడు నెలల సేవలను కూడా ప్రారంభించాలని టీటీడీ ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా వివిధ దేశాల్లో స్థిరపడిన భక్తులు కూడా సేవ చేసేందుకు మక్కువ చూపుతున్న క్రమంలో త్వరలో 'ఎన్‌ఆర్‌ఐ శ్రీవారిసేవ'ను కూడా ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇక, 'వృత్తిపరమైన సేవ' కింద వైద్యం, ఐటీ, డెయిరీఫాం విభాగాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నవారికి కూడా సేవచేసేందుకు అవకాశమివ్వాలని టీటీడీ ప్లాన్ చేస్తోంది.

సీఎం ఆదేశాలతో...

భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దేశంలో పేరొందిన ఆధ్యాత్మిక సంస్థల నిర్వహణా పరమైన సూచనలను, సలహాలను తీసుకోవాలని టీటీడీని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీంతో సత్యసాయి సేవా సంస్థ, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా ఫౌండేషన్‌లను ఇప్పటికే టీటీడీ అధికారుల బృందం సందర్శించింది. అలాగే శ్రీవారిసేవ నిర్వహణకు సంబంధించి సత్యసాయి సేవా సంస్థ కూడా మార్చి నెలలో ఐదురోజుల పాటు తిరుమల, తిరుపతిలో పర్యటించి నివేదికను టీటీడీ అందజేసింది.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

యోగాపై అవగాహన కల్పించండి

తిరుపతి(కలెక్టరేట్), మే 23(ఆంధ్రజ్యోతి): యోగాంధ్ర-2025పై ప్రజలకు అవగాహన కల్పించి నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో యోగాంధ్ర-2025 నిర్వహణపై జేసీ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యతో కలిసి వర్చువల్ విధానంలో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగా మాసంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, విజయవంతానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. 29న తిరుపతి, జూన్ 4న చంద్రగిరికోట, 11న శ్రీకాళహస్తి/శ్రీహరికోట, 17న శ్రీహరికోట/శ్రీకాళహస్తిలో యోగాపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీవోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో రాఘవేంద్రరావు





మంత్రి రాంప్రసాద్‌రెడ్డి - బండ్ల గణేష్, కేవీ రావు, రాఘవేంద్రరావు, సతీష్ వేమన

తిరుమల, మే23(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శించుకున్నారు. ఇంకా నిర్మాతలు బండ్ల గణేష్, కేవీ రావు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శంకరనారాయణ పీఠాధిపతి జగద్గురు కంచి స్వామి ఉన్నారు. అంతకు ముందు రాఘవేంద్రరావు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. దర్శనం తర్వాత రాఘవేంద్రరావు మీడియాతో మాట్లాడుతూ, పుట్టిన రోజున తాను స్వామి అభిషేక సేవలో పాల్గొనడంతో తన జన్మ ధన్యమైందన్నారు. శ్రీవారి సేవలకు తాను ఎప్పుడూ సిద్ధంగానే ఉంటానన్నారు. కాగా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని దర్శకుడు రాఘవేంద్రరావు, నిర్మాత బండ్ల గణేష్, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మర్యాదపూర్వకంగా కలిశారు.

నాయుడుపేట సీహెచ్‌సీలో రహస్యంగా అంతర్గత విచారణ

నాయుడుపేట టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నతాధికారులు రహస్యంగా శుక్రవారం విచారణ చేపట్టారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ శాఖ విజయవాడ ఆధ్వర్యంలో డాక్టర్ నాగలక్ష్మి విచారణ అధికారిగా తన బృందంతో విచారణ సాగించారు. ఆమెతో పాటు బృంద సభ్యులంతా సాధారణ రోగులతో కలిసి ఉదయం 9 నుంచి రాత్రి 11.30 గంటల వరకు పలు వివరాలు సేకరించారు. సీహెచ్‌ఈ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకళపై పలు ఆరోపణలు రావడంతో ఈ విచారణ చేపట్టారు. ఆస్పత్రిలో ఓపీలు ఇచ్చే విధానం, సిబ్బంది పనితీరు, ఔషధాల పంపిణీ, ల్యాబ్‌ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు ఫైళ్లను పరిశీలించారు. రక్తనిధికి సంబంధించిన నిధులు, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) కమిటీని ఇంత వరకు నియమించకపోవడం దాని ద్వారా దాదాపు 7.5 లక్షల రూపాయలు నిధులు వెనక్కు మళ్లినట్లు గుర్తించారు. నాయుడుపేట సీహెచ్‌సీ పనితీరుపై సమగ్ర నివేదికను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఉన్నతాధికారులకు అందించనున్నారు.

అట్టహాసంగా సీపీఎల్ ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్ మౌర్య

తిరుపతి(క్రీడలు), మే 23(ఆంధ్రజ్యోతి): తారకరామ మైదానంలో శుక్రవారం ఉదయం చిత్తూరు ప్రీమియర్ లీగ్ సీజన్ 1 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన నగర కమిషనర్ మౌర్య క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఐపీఎల్ తరహాలో సీపీఎల్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఇక్కడే ప్రతిభకు పునాదులు వేసుకోవాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సీడీసీఏ అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడ సత్తాచాటిన క్రీడాకారులకు ఐపీఎల్, జాతీయ జట్లలో స్థానం లభించే అవకాశాలున్నాయన్నారు.

తొలిరోజు ఫలితాలిలా...

- మొదటి పోటీలో హైపీరియన్ జట్టుపై ఆదిత్య జట్టు విజేతగా నిలిచింది. అభిషేక్‌రెడ్డి 80 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు పొందాడు.
- రెండో పోటీలో రాయల్‌చాలెంజ్ జట్టుపై పాయ్‌వైస్రాయ్ జట్టు గెలుపొందింది. సూర్య 33 పరుగులు, రెండు వికెట్లు పడగొట్టి జట్టు విజయానికి బాటలు వేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యాడు.

మద్యం షాపుల వద్ద నిరంతర నిఘా

- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్



తిరుపతిలో దుకాణం వద్ద..

తిరుపతి(నేరవిభాగం), మే 23(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మద్యం షాపుల వద్ద నిరంతర నిఘా ఉంచినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ చెప్పారు. తిరుపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎక్సైజ్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మద్యం షాపులకు సంబంధించి తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత సమయాలను పాటించాలన్నారు. మద్యం దుకాణాల వద్ద బహిరంగంగా తాగినా, అనధికార పర్మిట్ రూములు ఏర్పాటు చేసినా కేసులు నమోదు చేయాలన్నారు. దుకాణాల వద్ద గొడవలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో తిరుపతి జిల్లా ఏఈఎస్ వాసుదేవ చౌదరి, ఊహశ్రీ, ఈఎస్ శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ సీఐలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవరు నిర్బంధం

- కుమారుడు అపహరించిన డబ్బులు కట్టి వెళ్లాలని వేధింపులు
- పోలీసులకు ఫిర్యాదు

తిరుపతి(నేర విభాగం), మే 23 (ఆంధ్రజ్యోతి): కుమారుడు ఇవ్వాల్సిన డబ్బులకు తండ్రిని నిర్బంధించి...బయటపెట్టి వేధించిన ఘటన ఆలస్యంగా శుక్రవారం రాత్రి వెలుగు లోకి వచ్చింది. ఎస్వీయూ పోలీసు స్టేషన్ సీఐ రామయ్య కథనం మేరకు.. పూతలపట్టు మండలం ఈడిగపల్లికి చెందిన సత్యనారాయణ చిత్తూరు ఆర్టీసీ 2డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. డ్రైవరు కాకముందు ఈయన గంగాధరనెల్లూరుకు చెందిన విజయశేఖర్ వద్ద బెంగళూరులో సిమెంట్ కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. డ్రైవరుగా ఉద్యోగం రావడంతో తన కుమారుడు సాగర్‌ను అక్కడ చేర్పించారు. ఇతడు అక్కడ వసూలయ్యే డబ్బులో రూ.30 లక్షలు అపహరించాడు. దీంతో విజయశేఖర్ రెండు రోజుల క్రితం తిరుపతికి వచ్చి సత్యనారాయణను పిలిపించారు.కృష్ణానగర్‌లోని తన ఇంట్లో నిర్బంధించారు.అతడి కుమారుడు తీసుకెళ్లిన డబ్బులు ఇచ్చి వెళ్లాలని చిత్రహింసలకు పాల్పడ్డాడు. ఆ తర్వాత వారికి నచ్చచెప్పి బయటకు వచ్చిన సత్యనారాయణ.. శుక్రవారం రాత్రి ఎస్వీయూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ రామయ్య కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఆసియా ఆన్‌లైన్ చెస్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ

తిరుపతి(క్రీడలు) మే 23(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆలిండియా చెస్ ఫెడరేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఫస్ట్ ఏషియన్ ఆన్‌లైన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలో తిరుపతి జువైనల్ హోంలోని బాలబాలికల జట్లు ప్రతిభ కనబరిచాయి. మంగళంలోని బాలుర జువైనల్ హోం జట్టు ప్రథమ.. రాజన్న పార్కు వద్దనున్న బాలికల జువైనల్ హోం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఆసియాలోని 19 దేశాల బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను హైదరాబాదుకు చెందిన ఐఓసీఎల్ ప్రతినిధి తిమ్మప్ప, ఆర్బిటర్ మల్లికార్జున, కోచ్‌లు సుధాకర్, సదాశివన్ పర్యవేక్షించారు.

దుగరాజపట్నంలో పోర్టు నిర్మించాలి

- మాజీ ఎంపీ చింతా మోహన్ డిమాండ్




సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేస్తున్న చింతా మోహన్

గూడూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): దుగరాజపట్నంలో నౌకానిర్మాణ కేంద్రం కాదు, మేజర్ పోర్టు కావాలి అని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలిపిన ఆయన, అనంతరం ప్రదర్శనగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద 5వ పోర్టుకు ఇక్కడ అనుమతిచ్చిందన్నారు. ఇది పూర్తి చేయకుండా ప్రజల చెవిలో పూలు పెడుతున్నారని విమర్శించారు. మేజర్ పోర్టు నిర్మాణం పూర్తయితే వందల సంఖ్యలో పరిశ్రమలు వస్తాయన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు కాగా నిరుద్యోగ బ్రాహ్మణులు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు ఇసుక, క్వార్ట్జ్, సిలికా వంటి సహజ సంపదను కేటాయించాలన్నారు. కృష్ణా నదిలో కడుతున్న అమరావతి రాజధాని సక్సెస్ కాదని అన్నారు. అక్కడ నిర్మాణ వ్యయం పదింతలు పెరుగుతుందని, కూటమి నేతలు పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, వెంకటయ్య, శివ, పెంచలయ్య, పూల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యశ్వంతపూర్-హౌరా ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆలస్యం

తిరుపతి(సెంట్రల్), మే 23(ఆంధ్రజ్యోతి): యశ్వంతపూర్-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ శుక్రవారం 4 గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తిరుపతికి నాలుగు గంటలకు చేరుకోవాల్సి ఉండగా రాత్రి 8గంటలకు వచ్చింది. ప్రయాణికులు సకాలంలో చేరుకోలేక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మరో వైపు హౌరాకు వెళ్లాల్సిన ప్రయాణికులు కూడా స్టేషన్‌లో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ప్రారంభ స్టేషన్‌లోనే ఆలస్యంగా బయలుదేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

నడిరోడ్డుపై మందుబాబు హల్‌చల్



శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): నడిరోడ్డుపై బైఠాయించి మద్యం తాగుతూ మందుబాబు హల్‌చల్ చేశాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ కూడలి నిత్యం రద్దీగా ఉండే మార్గం. శుక్రవారం ఓ మందుబాబు మద్యం కొని పక్కనే ఉన్న కూల్‌డ్రింక్ షాపుకు వెళ్లాడు. గ్లాసు, నీరు, కూల్‌డ్రింక్, చిప్స్, ఇతర ఆహార పదార్థాలు కొన్నవారికే మద్యం తాగేందుకు అనుమతిస్తామని నిర్వాహకులు తెలిపారు. దాంతో ఉచితంగా మద్యం తాగేందుకు పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలంటూ అతడు నడిరోడ్డుపై మందు సీసాతో తిష్టవేశాడు. రెండో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మందుబాబును అదుపులోకి తీసుకుని బహిరంగంగా మద్యం తాగడంపై కేసు నమోదు చేశారు.

రూ.765 కోట్లు కావాలి

- బాలాజీ, మల్లిమడుగు రిజర్వాయర్లకు ప్రతిపాదన పంపిన జీఎన్‌ఎస్‌ఎస్

రేణిగుంట, మే 23 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా ఉన్న బాలాజీ, మల్లిమడుగు రిజర్వాయర్ల పనులకు రూ.765 కోట్లు కావాలని గాలేరు నగరి సుజల స్రవంతి(జీఎన్‌ఎస్‌ఎస్) డివిజన్ అధికారులు ప్రతిపాదనలను పంపించారు. తిరుమల శ్రీవారి భక్తులకు, తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు, అలాగే కాలువ నిర్మాణాలకు టెండర్లను పిలిచి గతంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం పనులు అప్పగించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. బాలాజీ, మల్లిమడుగు ప్రాజెక్టులను గాలికి వదిలేసింది. గతేడాది సీఎం అయిన చంద్రబాబు ఈ రిజర్వాయర్లపై సమీక్ష నిర్వహించి బ్యాలెన్స్ పనులను అంచనాలు పంపాలని ఆదేశించారు. దీంతో రూ.765 కోట్లు అంచనా వేసి ప్రతిపాదనలు పంపించామని జీఎన్‌ఎస్‌ఎస్ సబ్ డివిజన్ మల్లిమడుగు డీఈ చంద్రమౌళి తెలిపారు.

ఎంత కట్టినా.. తీరని బాకీ!

- పలు లోన్ యాప్‌ల తీరు
- వీరి వేధింపులతో ప్రాణాలు కోల్పోతున్న బాధితులు

- తిరుపతి మధురానగర్‌కు చెందిన 30 ఏళ్ల యువకుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడ లోన్‌యాప్‌లలో రుణాలు తీసుకున్నాడు. ఎంత కట్టినా బకాయిలు ఉన్నాయంటూ నిర్వాహకులు వేధించారు. మరోవైపు లక్షలాది రూపాయలు అప్పుల పాలై తీర్చలేక తిరుపతికి వచ్చి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు.
- తాజాగా శుక్రవారం తిరుపతిలోని ఆర్.వెంకటేశ్వర రాజు (30) కూడా లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులకు బలయ్యాడు. జిల్లాలో ఇలాంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇందులో కొన్ని బయటకు రాకపోగా.. కొన్ని మాత్రం కేసులు నమోదవుతున్నాయి.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

ఇటీవల కొందరు యువత బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడుతున్నారు. బెట్టింగులో రూ.లక్షలాదిగా నష్టపోతున్నారు. అలాంటి సమయాల్లో వీరి సెల్‌ఫోన్లకు లింకులు వస్తున్నాయి. అడగకపోయినా రుణాలు ఇస్తామంటూ మెసేజీలు పంపుతున్నారు. ఎలాగైనా బెట్టింగులో పోయిన డబ్బులు రాబట్టుకోవాలని యువత ఈ లింకులను క్లిక్ చేస్తున్నారు. రుణాలు పొందుతున్నారు. ఈ క్రమంలో వీరి ఫోనులోని కాంటాక్టు ఫొటో గ్యాలరీ యాక్సిస్‌ను నిర్వాహకులు తీసుకుంటారు. దీని వల్ల ఫోన్‌లోని ఫొటోలు, కాంటాక్టు నెంబర్లు వంటి వివరాలన్నీ యాప్‌ల నిర్వాహకుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. లోన్ మంజూరు చేసిన తర్వాత రోజు నుంచి చెల్లింపుల కోసం ఒత్తిడి ప్రారంభిస్తారు. వాయిదాలను సకాలంలో కట్టకపోయినా, చెప్పినంత వడ్డీ చెల్లించక పోయినా ఫోన్‌లోని కాంటాక్టు నెంబర్లకు మార్ఫింగ్ చేసిన ఫొటోలు పంపిస్తామని బెదిరిస్తున్నారు. కొన్ని యాప్‌ల నిర్వాహకులైతే అసలు, వడ్డీ చెల్లించినా ఇంకా బకాయి ఉందంటూ వేధిస్తున్నారు. కాంటాక్ట్ నెంబర్లకు పంపిస్తామని బెదిరిస్తుండటంతో బాధితులు బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఈ ఘటనల్లో కేసులు నమోదైనా.. దొంగపత్రాలతో సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాలు ఉండటంతో యాప్ నిర్వాహకులు చిక్కడం లేదు.

లోన్‌యాప్‌ల వలలో పడొద్దు

యువకులు, విద్యార్థులు, మహిళలు లోన్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే మెసేజ్‌లు, లింక్‌లను ఓపెన్ చేయొద్దు. లోన్‌యాప్‌ల ఉచ్చులో పడి మోసపోవద్దు. లోన్‌యాప్‌ల మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాం. - వినోద్‌కుమార్, సైబర్ క్రైం సీఐ

లోన్ యాప్ వేధింపులకు యువకుడి బలి



ఆత్మహత్యకు పాల్పడిన వెంకటేశ్వరరాజు

తిరుపతి(నేరవిభాగం), మే 23(ఆంధ్రజ్యోతి): లోను యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం తిరుపతిలోని పెద్దకాపు లేఅవుట్‌లో చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు కథనం మేరకు.. ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఆర్.రామచంద్రరాజు కుమారుడు వెంకటేశ్వర రాజు బీ-టెక్ వరకు చదివాడు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌కు అలవాటుపడ్డాడు. రూ.లక్షల్లో అప్పులు చేశాడు. ఈ క్రమంలో తన మొబైల్‌కు వచ్చిన మెసేజీల ద్వారా లోన్ యాప్‌ల నుంచీ రుణం పొందాడు. మొత్తమ్మీద రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు అప్పులయ్యాయి. ఇటీవల లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు ఎక్కువ కావడంతో, తండ్రికి విషయం చెప్పాడు. కుమారుడికి బుద్దులు చెప్పిన ఆయన.. తిరుపతిలోని ప్లాటు అమ్మి రూ.25 లక్షల వరకు అప్పు తీర్చారు. అయినా, ఇంకా రుణం చెల్లించాలని నిర్వాహకుల నుంచి ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలో వెంకటేశ్వరరాజు శుక్రవారం అమ్మవారి ఆలయానికి వెళ్లొచ్చాడు. తల్లిదండ్రులు బంధువుల ఇంటికి వెళ్లడంతో.. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడు. ఇంటికొచ్చిన తల్లిదండ్రులు తలుపులు తీసి చూసే సరికి కుమారుడు ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెంది ఉన్నాడు. ఈ ఘటనపై ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాస్పత్రికి తరలించారు.



నిమిషం ఆలస్యమైనా అనుమతించం

- రేపు సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు
- జిల్లాలో 13 కేంద్రాల ఏర్పాటు

తిరుపతి(కలెక్టరేట్), మే 23 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం జరగనున్నాయి. పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, యూపీఎస్సీ అబ్జర్వర్ హన్సవదన, ప్రత్యేకాధికారి, సంయుక్త కార్యదర్శి ఎస్‌జి అజ్మీర అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని 13 కేంద్రాల్లో ఆదివారం జరిగే ఈ పరీక్షలకు 5,261మంది హాజరుకానున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఉదయం 9.30 నుంచి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు రెండు విడతల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడండి



కమిషనర్‌తో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, మే 23 : (ఆంధ్రజ్యోతి) పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డిని ఆదేశించారు. శుక్రవారం ఆయన తన నివాసం లోని పార్టీ కార్యాలయంలో తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై కమిషనర్‌తో చర్చించారు. ప్రభుత్వం అన్నివిధాలా సహకరి స్తుందని తెలిపారు. తాను ఇకపై ప్రతి రోజూ సచివాలయం పరిధిలోని వా ర్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు గంగోటి నాగేశ్వరరావు, వెంకటగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ పు లికొల్లు రాజేశ్వరరావు, దొంతు బాలకృష్ణ పాల్గొన్నారు.

మినీ మహానాడుకు తరలిన టీడీపీ నాయకులు



ఎమ్మెల్యే విజయశ్రీ, పార్థసారథితో ఉన్న టీడీపీ నాయకులు

పెళ్లకూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): సూళ్లరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరుపతిలో శుక్రవారం జరిగిన మహానాడుకు తరలివెళ్లారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్‌నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల రాజేంద్ర, కలవకోలు మునీష్, కోటిరెడ్డి తదితరులు తరలివెళ్లారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీఓ, హౌసింగ్ అధికారులు

కోట, మే 23 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పక్కాగృహ నిర్మాణాలపై శుక్రవారం సమీక్ష జరిగింది. ఎంపీడీవో దిలీప్‌కుమార్ నాయక్ హౌసింగ్ ఏఈ భాస్కర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఉపాధి హామీ పథకం ఏపీఓ, వెలుగు ఏపీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 23 వరకు నిర్ణయించిన లక్ష్యాలను అధిగమించడంలో పూర్తి సహకారం అందించాలన్నారు. అదేవిధంగా లక్ష్యాల్లో భాగంగా 160 పక్కా గృహాలకు గాను ఇప్పటివరకు 53 పక్కాగృహాల నిర్మాణం పూర్తి చేయగా మరో 107 గృహాలను పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. 2022-23 పథకానికి సంబంధించి లింటల్ లెవల్, రూఫ్ లెవల్, ఆర్‌సీలో ఉన్నటువంటి 107 పక్కాగృహాలను పూర్తి చేయాలన్నారు.

వేనాడు దావూద్‌షావల్లి అల్లాతాత దర్గా హుండీల లెక్కింపు

తడ, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వేనాడు దీవిలో ఉన్న షేక్ దావూద్‌షావల్లి అల్లాతాత దర్గా హుండీలను శుక్రవారం లెక్కించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి కలెక్టర్ సూచనలు మేరకు స్థానిక సర్పంచ్ కటారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దర్గా ప్రాంగణంలోని అన్ని హుండీలను లెక్కించారు. మొత్తం రూ.13.41 లక్షలు భక్తులు బాబాకు కానుకలుగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దర్గా పేరిట ఉన్న జాయింట్ అకౌంట్‌లో డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రవీంద్రబాబు, ఎంపీడీవో శేఖర్‌నాయక్, ఎస్‌ఐ కొండప నాయుడు, పంచాయతీ కార్యదర్శి నరేష్, గాబ్రియల్, మస్తాన్, గ్రామపెద్దలు శ్రీరాములుమొదలి, వెంకటాద్రి, భాస్కర్, నరేష్, దేవేంద్ర పాల్గొన్నారు.

పేద విద్యార్థి చదువుకు చేయూత



నగదును అందజేస్తున్న దాత సందీప్ రెడ్డి, రహంతుల్లా

చిట్టమూరు, మే 23(ఆంధ్రజ్యోతి): కొత్తగుంట టీఎంఆర్ పాఠశాలలో ఇంటర్ చదివిన పేద విద్యార్థి భువన్‌కు శుక్రవారం నాయుడుపేటకు చెందిన పాపాడి సందీప్ రెడ్డి రూ.5వేల నగదును ప్రోత్సాహకంగా అంద జేశారు. భువన్ ఆర్థిక ఇబ్బందులను ప్రిన్స్‌పాల్ రహంతుల్లా సందీప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆర్థికసాయం అందించారు.

ఇంటి పన్ను వసూలు చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న
డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ, డీఆర్పీ రవి

చిట్టమూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ఇంటి పన్ను వసూలు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ, డీఆర్పీ రవి కార్యదర్శులను ఆదేశించారు. చిట్టమూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం వారు సమావేశాన్ని నిర్వహించారు. స్వర్ణ పంచాయతీ, ఆధార్ సీడింగ్, ఇంటి పన్ను వసూళ్లు, సేల్స్ ప్రొసీడింగ్‌లపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ జనార్ధన్, చిట్టమూరు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్

సూళ్లూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి నిధులు పక్కదారి

ఎంపీడీవోకు కొత్తపట్నం సర్పంచ్ ఫిర్యాదు

కోట, మే 23 (ఆంధ్రజ్యోతి) : కొత్తపట్నం పంచాయతీలో ఉపాధి పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని నిధులు దుర్వినియోగం చేస్తున్నారని సర్పంచ్ తిరుపాలయ్య ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో దిలీప్‌కుమార్ నాయక్‌కు గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పంచాయతీలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన పనులకే మళ్లీ బినామీ పేర్లతో బిల్లులు స్వాహా చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా చిల్లకూరు మండలంలోని పలు పరి శ్రమలలో పనిచేసే ఉద్యోగులను ఉపాధి హామీ పనుల్లో కూలీలుగా చేర్చి వారి పేరుతో బిల్లులు పెట్టి నగదును స్వాహా చేస్తున్నారన్నారు. గతంలో పనిచేసిన ఫీల్డ్ అసి స్టెంట్‌ను పక్కన పెట్టి సర్పంచ్ తీర్మానం లేకుండానే మరో వ్యక్తిని మేట్‌గా నియమించి అతడితో నిధులు కాజేస్తున్నారని తెలియజేశారు. పనులకు రాకున్నా మస్టర్లు వేసి నిధులు స్వాహా చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తపట్నం పంచాయతీలో విచారణ జరిపి నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.



ఎంపీడీఓ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న
కొత్తపట్నం సర్పంచ్ తిరుపాలయ్య గ్రామస్తులు

వైభవంగా కుంభాభిషేక మహోత్సవం

పెళ్లకూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిల్లకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన చెంచులక్ష్మీ సమేత నరసింహస్వామి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవం శుక్రవారం మూడోరోజు వైభవో పేతంగా నిర్వహించారు. అభిషేకం, మహామంగళహారతి, మంత్రపుష్పం, విగ్రహ ప్రతిష్ఠ, మూలమంత్ర మహాహోమం చేపట్టారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎస్డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా తదితరలు పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ సభ్యులు పగడాల హరిబాబురెడ్డి, వనం ప్రశాంత్‌శర్మ, దువ్వూరు లక్ష్మణ్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. టీడీపీ నాయకులు పెమ్మసాని ఆదిలక్ష్మి, ఆమె కుమారుడు సూరినాయుడు భక్తులకు అన్నదానం చేశారు.



స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

దళితవాడ పాఠశాల ఎత్తివేత

● గ్రామస్తుల ఆందోళన

కోట, మే 23 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఊనుగుంటపాళెం అరుంధతి వాడలోని ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ అధికారులు రేషనలైజేషన్ కింద ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో అరుంధతి వాడ వాసులు 40ఏళ్లగా ఉన్న ప్రాథమిక పాఠశాలను తమ వాడలోనే ఉంచాలంటూ అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. ఇక్కడ అరుంధతి వాడలోని ప్రాథమిక పాఠశాలను 1984లో నిర్మించారు. ఈ పాఠశాలలో ఒకప్పుడు 1 నుంచి 5 తరగతులు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఫౌండేషన్ స్కూల్ కింద 1, 2 తరగతులు నిర్వహిస్తూ ఒక ఉపాధ్యాయుడే ఉంటు న్నాడు. ఆ రెండు తరగతుల్లో నలుగురే విద్యార్థులు ఉన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి మరో ఆరుగురు విద్యార్థులు ఆ రెండు తరగతుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అరుంధతి వాడ వాసులు తెలిపారు. అయితే ఈ పాఠశాలను రేషనలైజేషన్ కింద ఎత్తి వేసేందుకు కోట మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. విద్యాశాఖ అధికారులు స్పందించి ఊనుగుంట పాళెంలో ఉన్న ఫౌండేషన్ పాఠశాలను కొనసాగించాలని కోరుతున్నారు.



ఊనుగుంటపాళెం అరుంధతివాడలో ఉన్న ప్రాథమిక పాఠశాల

జనసేన పార్టీ సభ్యత్వ నమోదుతో రూ.5లక్షల బీమా

● జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్

నాయుడుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి) : జనసేనపార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్నవారికి రూ.5లక్షల వరకు బీమా ఉం టుందని ఆ పార్టీ సూళ్లూరు పేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. నాయుడుపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం జన సేన పార్టీ నాయకులకు, క్రియాశీల కార్యకర్తలకు, వలంటీ ర్లకు పార్టీ సభ్యత్వ నమోదు కిట్లను అందజేశారు. పార్టీ సభ్యత్వ నమోదును చేశారు. అనం తరం నియోజకవర్గంలో గతంలో అత్యధికంగా సభ్యత్వనమోదు చేసిన సూళ్లూరుపేట నాయకులు శంకు సురేష్‌ను అభినందించారు. పార్టీలో కష్ట పడి పనిచేసేవారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం లభిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు, గిండి సతీష్, బాలుశెట్టి, కిరణ్, సురేష్, శీను, కేశవరెడ్డి, శ్రీని వాస్, కాటయ్య, గురునాథం, కిరణ్, బాలాజీ, నాగరాజు, లోకేష్, పద్మజ, కామాక్షి, రోహిణి, సల్మా తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న ఉయ్యాల ప్రవీణ్

ప్రొటోకాల్ ఉల్లంఘనపై రైల్వే మంత్రికి ఫిర్యాదు చేస్తా

సూళ్లూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో అమృత్ భారత్ పథకం కింద ఆధునికీకరణ చేశాక గురువారం జరిగిన రైల్వే స్టేషన్ ప్రారంభ వేడుకల్లో రైల్వే అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని మున్సిపాలిటీ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్స వేడుకల్లో వేదికపైకి పట్టణ ప్రథమ పౌరుడైన మున్సిపల్ చైర్మన్‌ను రైల్వే అధికారులు పిలవకుండా అవమానించారని పేర్కొన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి రైల్వే అధికారులపై రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు, సోమవారం పలు రైళ్లు రద్దు

తడ, మే 23 (ఆంధ్రజ్యోతి): సదరన్ రైల్వే పరిధిలోని చెన్నై సూళ్లూరుపేటల మధ్య నేడు(శనివారం), సోమవారం రెండురోజులు పాటు పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు సదరన్ రైల్వే చెన్నై డివిజన్ అధికారులు శుక్రవారం ప్రకటించారు. తమిళనాడు పొన్నేరి కవరపేట రైల్వే స్టేషన్ మధ్య కొద్ది నెలలుగా ఇంజినీరింగ్ పనులు సిగ్నలింగ్ వ్యవస్థ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా నేడు (శనివారం) సోమవారం రెండురోజులు పాటు ఉదయం 11.15 నిమిషాల నుంచి మధ్యాహ్నం 3.15 నిమిషాల వరకు నాలుగు గంటల పాటు ఆ పనులు నిర్వహించేలా అధికారులు నిర్వహించారు. దీంతో ఆ సమయంలో నడిచే పలు రైళ్లు పూర్తిగా రద్దుకాగా మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.

● రద్దయిన రైళ్ల వివరాలు ఇలా

చెన్నై నుంచి సూళ్లూరుపేటకు ఉదయం 10.15 నిమిషాలకు, మధ్యాహ్నం 12.10 నిమిషాలకు మధ్యాహ్నం 1.04 నిమిషాలకు చెన్నై నుంచి సూళ్లూరుపేటకు బయలుదేరి వచ్చే ఈఎంయూ రైళ్లను రద్దు చేశారు.

● సూళ్లూరుపేట నుంచి చెన్నైకు వెళ్లే ఉదయం 11.45, మధ్యాహ్నం 1.15, 3.10, రాత్రి 9.00 గంటలకు సూళ్లూరుపేట నుంచి చెన్నైకు వెళ్లే ఈఎంయూ రైళ్లను రద్దు చేశారు.

● రైలు నెంబరు 66037 సూళ్లూరుపేట నుంచి నెల్లూరుకు మధ్యాహ్నం 3.55 నిమిషాలకు బయలుదేరి వెళ్లే రైలు రద్దయింది.

● రైలు నెంబరు 66038 నెల్లూరు నుంచి సూళ్లూరుపేటకు సాయంత్ర 6.45 నిమిషాలకు బయలుదేరే మెమో రైలు రద్దయింది.

● చెన్నై నుంచి గుమ్మిడిపూడికి ఉదయం 10.30, 11.35, మధ్యాహ్నం 12.10, 12.40 ఈఎంయూ రైళ్లను రద్దు చేశారు.

● గుమ్మిడిపూడి నుంచి చెన్నైకు ఉదయం 10.55 మధ్యాహ్నం 1.00 గంట, 2.30, 3.15 నిమిషాలకు బయలుదేరి వెళ్లే ఈఎంయూ లోకల్ రైళ్లను రద్దు చేశారు. ఇలా మొత్తం 18 రైళ్లను రద్దు చేయగా మరికొన్ని పాక్షికంగా రద్దయ్యాయి.

జేమ్స్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

తిరుపతి రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి): దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ జిల్లాల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఎమ్మార్‌పల్లె లోని యూత్ హాస్టల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, రాజ్‌కుమార్, మునీంద్రనాయక్, సరస్వతమ్మ, అరుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత విద్యార్థిపై దాడి కేసును ఈ నెల 16న నమోదు చేసినా ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల బాధితులకు న్యాయం జరగడంలేదని ఆరోపించారు. ఈ మేరకు కలె క్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలసి వినతిపత్రం అంద జేశారు. సభ్యులు శేషాద్రి, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరలక్ష్మి, గంగా ధర్, చిరంజీవి, నాగలక్ష్మి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి

తిరుపతి, మేే(ఆంధ్రజ్యోతి) : అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. నగరంలోని అన్న క్యాంటీన్లను, తిమ్మినాయుడుపాలెం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. నగరంలోని నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తిమ్మినాయుడుపాళెం ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసీపీ మూర్తి, డీఈ రమణ ఉన్నారు.

సిటీ డయాగ్నొస్టిక్‌పై సమీక్ష

తిరుపతి(కలెక్టరేట్), మే 23 (ఆంధ్రజ్యోతి): రుయా ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్, పరికరాలపై కలెక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. సెంటర్‌కు కావాల్సిన పరికరాలు, ఖర్చుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడి కల్ పరికరాల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. సెంటర్‌లో డిప్యూ టేషన్‌పై ల్యాబ్ టెక్నీషియన్ విధులు కేటాయిం చాలని జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ నాయక్‌ను ఆదేశించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో సుమారు 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే రోగులకు సంబంధించిన పరీక్షలు అన్నీ ఈ సెంటర్లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలి పారు. ఈ సమావేశంలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవిప్రభ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ఎయిడ్స్ పై అవగాహన



ఎయిడ్స్‌పై కళాబృందంతో అవగాహన కల్పిస్తున్న సంస్థ నిర్వాహకులు

సూళ్లూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద మన సంస్కృతిక కళాబృందం సంస్థ వారిచే వీధి నాటకం ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ బాలాజీ, సభ్యులు మంజుల, నందిని, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల హర్షం



గేట్ సమావేశంలో హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

సూళ్లూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీలో నిలిపివేసిన 1/2019 ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించేందుకు నిర్ణయం తీసుకోవడంపై ఆర్టీసీ ఉద్యోగుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయంతో శుక్రవారం ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయూ ఆధ్వ ర్యంలో జరిగిన గేటు మీటింగ్‌లో ఎన్ఎంయూ డిపో కార్యదర్శి ఎన్.సుబ్ర మణ్యం మాట్లాడుతూ ఈ ఉత్తర్వులను పునరుద్ధరించడం వల్ల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లభిస్తుందన్నారు. చిన్న తప్పులకు సైతం శిక్షలు అనుభ విస్తున్న 48వేల మందికి ఈ ఉత్తర్వుల పునరుద్ధరణతో ఊరట లభించింద న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయ కులు శేఖర్, కోటయ్య, సుబ్బయ్య, కాలేషా, హరీష్, మూర్తి, శశిధర్, మాధవ్, సునీల్, రఫీ, దొరసానమ్మ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



హౌసింగ్ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నాయుడుపేట టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణంతో పాటు, మండలం లోని అర్హులైన వారందరికీ పక్కాఇళ్లు మంజూరుచేయాలని బీజేపీ నాయకులు కోరారు. నాయుడుపేట గృహనిర్మాణశాఖ కార్యాలయంలో శుక్రవారం ఏఈ శ్రీనివాసులకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయుడుపేట అర్బన్‌లో 258 మంది, మండలంలో 1319 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారని ఏఈ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు విజయభాస్కర్, చెంచుకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, రవి తదితరులు ఉన్నారు.

నాగరప్పమ్మ జాతర ప్రారంభం



ఆలయం వద్ద గ్రామ పొంగళ్లు పెడుతున్న మహిళలు

ఓజిలి, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఓజిలిలో కొలువైన గ్రామ దేవత నాగారప్పమ్మ జాతరను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మూడు రోజులపాటు జరగనున్న జాతరను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం అంకురార్పణ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి అమ్మవారికి గ్రామ పొంగళ్లు పెట్టారు. శనివారం అమ్మవారి గ్రామోత్సవం, ఆదివారం బలి, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయంతోపాటు ప్రధాన వీధులను శోభాయమానంగా అలంకరించారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా ఉత్సవకమిటీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆలయం వద్ద పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు.

ప్రసన్నాంజనేయ అలంకారం

సూళ్లూరుపేట, మే 23 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరు పేటలోని బాలాంజ నేయ స్వామి ఆలయంలో జరుగు తున్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమంతుడు ప్రసన్నాం జనేయ అలం కారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం స్వామి వారికి అభిషే కానంతరం పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.



నాణ్యమైన విద్యుత్ కోసం బ్రేకర్ల ఏర్పాటు

తిరుపతి(ఆటోనగర్), మే 23 (ఆంధ్ర జ్యోతి): తిరుపతి టౌన్ డివి జన్‌లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి 33-11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో నూతనంగా బ్రేకర్లు ఏర్పాటు చేశామని ఈఈ చంద్రశేఖర రావు తెలిపారు. శుక్రవారం తిరుచానూరు తోళప్పగార్డన్, తిరుపతిలోని శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లలో రూ.87లక్షల వ్యయంతో బ్రేకర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్త ఫీడర్లు కూడా ఏర్పా టు చేశామని దీంతో సరఫరాలో అంతరాయం ఉండదన్నారు.

స్త్రీశక్తి భవన నిర్మాణం పూర్తయ్యేనా?



కేవీబీపురం, మే 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక స్త్రీశక్తి భవనం(వెలుగు కార్యాలయం) నిర్మాణం చేపట్టి 16 సంవత్సరాలు కావస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు ప్రారంభించారు. అప్పటినుంచి కార్యాలయ నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాలేదు. అరకొర వసతుల మధ్యే స్త్రీశక్తి భవనంగా పేరు పెట్టి అందులోనే వెలుగు కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. సుమారు 12 వేల డ్వాక్రా గ్రూపులు ఈ కార్యాలయానికి అనుసంధానమై ఉన్నాయి. ఇప్పటికీ సరైన మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా దీన్ని పట్టించుకునే వారే కరువయ్యారు. సంఘాలవారు ప్రతిరోజు కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. వేసవిలో నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. తలుపులు శిథిలమైపోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయ నిర్మాణం పూర్తి చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాల్సి ఉందని సంఘాల సభ్యులు కోరుతున్నారు.

విభిన్న ప్రతిభావంతుల కోసం

సైన్స్, ఆటిజం సెంటర్ ఏర్పాటు



ఏర్పేడు హైస్కూల్‌ను పరిశీలిస్తున్న గౌరీశంకర్ తదితరులు

ఏర్పేడు, మే 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులకు సైన్స్ ల్యాబ్, ఆటిజం సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్ చెప్పారు. మండలంలోని ఏర్పేడు జడ్పీ ఉన్నత పాఠశాల, పల్లం ఉన్నత పాఠశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలో పీఎంశ్రీలో భాగంగా పల్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ల్యాబ్, కిచెన్ గార్డెన్స్, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ఈనెల చివరికి పూర్తి చేయాలన్నారు. అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎంఈవోలు ప్రేమలత, దయాకర్, హెచ్ఎంలు సునీత, ఆనంద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా భూముల రీసర్వే



తిమ్మభూపాలపురంలో జరుగుతున్న రీసర్వే

బుచ్చినాయుడుకండిగ, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మభూపాలపురంలో భూ రీసర్వే ముమ్మరంగా జరుగుతోంది. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబు నాయుడు సర్వే తీరును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... తిమ్మభూపాలపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 384.98 ఎకరాలు, చల్లమాంబపురంలో 265.55 ఎకరాలను రీసర్వే చేస్తామని తెలిపారు. ఇప్పటికే రెండు గ్రామాల సరిహద్దులను గుర్తించి రాళ్లను ఏర్పాటు చేశామన్నారు. భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాయల సర్వేయర్ రాజ్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్త గొల్లకండ్రిగలో ఉన్న గంగమ్మ ఆలయంలో అమ్మవారిని ఎమ్మెల్యే ఆదిమూలం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఏడాది కూడా సంవృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని గంగమ్మను వేడుకున్నట్టు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, సర్పంచ్ సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాలమంగలం దక్షిణంలో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి అమ్మవారిని విశేషంగా అలంకరించి ఊరేగించారు. అనంతరం నడివీధిలో ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే ఆదిమూలం గంగమ్మను దర్శించుకుని, పూజలు నిర్వహించారు.

పుత్తూరు వార్తలు

మట్టి సేకరణ ఏదీ..!

- రైతు సేవా కేంద్రాల సిబ్బంది బిజీ బిజీ
- ఆందోళనలో రైతులు.. ఫలితాలు ఇంకెప్పటికో?

పుత్తూరు అర్బన్, మే 23(ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలు సమీపిస్తున్నాయి.. ఈసారి ముందస్తుగానే రాష్ట్రానికి చేరుకుంటాయని వాతావరణ విభాగం అధికారులు వెల్లడించారు. ఇప్పటికే మోస్తరు వర్షంతో భూమి చల్లబడింది. భూసార పరీక్షలు నిర్వహించి పంటల ఉత్పత్తి పెంచేందుకు అవసరమైన సలహాలు రైతులకు ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కాగా, పుత్తూరులో భూసార పరీక్షలకు అవసరమైన మట్టి నమూనాల సేకరణలో జాప్యం నెలకొంది. వేసవిలో మట్టి సేకరణ పూర్తి చేసి, విశ్లేషించిన తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా రైతులకు సమాచారం ఇవ్వాలి. ఈనెల 15వ తేదీ నాటికి మట్టి సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, క్షేత్రస్థాయిలో మట్టి సేకరణ ప్రక్రియ ఆశించిన స్థాయిలో జరగలేదు. పలు కారణాలతో ఇప్పటి వరకు 75 శాతం మాత్రమే పూర్తి చేశామని వ్యవసాయశాఖాధికారులు చెబుతున్నారు. పుత్తూరు మండల పరిధిలో 4 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా 500 మట్టి నమూనాలను సేకరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అన్నదాత సుఖీభవ నమోదు, రైతుల రిజిస్ట్రేషన్ వంటి తదితర కార్యక్రమాల్లో రైతు సేవా కేంద్రాల సిబ్బంది బిజీగా ఉంటుండటం మట్టి సేకరణకు ఆటంకంగా మారిందని అధికారులు చెబుతున్నారు. సేకరించిన మట్టిని భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించాలి. ఫలితాల వివరాలను కార్డులుగా ముద్రించి రైతులకు అందజేయాలి. వచ్చే వారంలో మట్టి నమూనాలను తిరుపతిలోని భూసార పరీక్ష కేంద్రానికి పంపనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి కోదండయ్య తెలిపారు. మరి ఫలితాలు ఎన్నాళ్లకు అందుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది.

భద్రతా సర్క్యులర్ అమలు... ఆర్టీసీ కార్మికుల సంబరాలు

పుత్తూరు, మే 23(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల ప్రధానమైన ఉద్యోగుల భద్రత సర్క్యులర్‌ను అమలు చేసేందుకు ప్రభుత్వం సమ్మతించడంతో శుక్రవారం ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో పుత్తూరు డిపోలో సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ... కొంతకాలంగా 52 డిమాండ్లతో అంచెలంచెలుగా ఉద్యమాన్ని చేపట్టామని తెలిపారు. తమ డిమాండ్లలో ప్రధానమైన కార్మికుల భద్రత సర్క్యులర్‌ను గత వైసీపీ ప్రభుత్వం అమలు చేయక పోవడంతో కింది స్థాయి ఉద్యోగులు చాలామంది చిన్న తప్పులకు కూడా ఉద్యోగాలు పోగొట్టుకున్నారని తెలిపారు. ఇలాంటి నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లలో ఒకటైన ఉద్యోగుల భద్రత అంశాన్ని ఒప్పుకోవడం ఆనందంగా ఉందన్నారు. సుందరం, రమేష్, వాసు, కుమార్‌లు పాల్గొన్నారు.

టీడీపీ అధ్యక్షుడిగా దామయాదవ్



దాముయాదవ్ - శివరాయల్

వడమాలపేట, మే 23(ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ అధ్యక్షుడిగా పాదిరేడుకు చెందిన దాముయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల స్థాయి సమీక్షా సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి, పరిశీలకుడు చినబాబు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. వడమాలపేటకు చెందిన శివరాయల్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు దాముయాదవ్, శివరాయల్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కార్యకర్తల సమన్వయంతో టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

మాతమ్మ ఆలయం వద్ద అన్నదానం

వడమాలపేట, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుమణ్యం ఆది ఆంధ్రవాడలో రేణుకా మాతమ్మ ఆలయం మూడవ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం గౌరమ్మ ముగ్గువేసి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం భక్తులు తోటలో తపస్మాన్ ఎక్కి ముద్దబంతి పూలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. రాత్రి అమ్మవారికి మంగళ హారతులిచ్చి ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం తిరుమణ్యం రాజులకండ్రిగకు చెందిన జయచంద్ర, మునస్వామి, వెంకటరమణ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

పోలేరమ్మ సేవలో ఎమ్మెల్సీ సిపాయి

ఏర్పేడు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగంపల్లిలో జరిగిన పోలేరమ్మ జాతరకు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం హాజరై అమ్మవారిని దర్శించు కున్నారు. పాగాలి సర్పంచు గాదే రాజేశ్వరి, నరసింహులురెడ్డి, గంగాధర్‌రెడ్డి, భరత్, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్సీకి స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాటు చేపట్టారు.

కొట్టుకుపోయిన తెలుగుగంగ కాలువ షట్టర్

గత వైసీపీ పాలనలో కనీస మరమ్మతుల విస్మరణ ● దుస్థితిలో కాలువ గేట్లు



శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): తెలుగుగంగ కాలువలో నీటి ప్రవాహాన్ని నిలువరించే ఒక షట్టర్ కొట్టుకుపోయింది. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు తెలుగుగంగలో కనీస మరమ్మతులు కూడా సాగక పోవడంతో వ్యవస్థ దుస్థితికి చేరుకుంది. ప్రస్తుతం గత ప్రభుత్వ పాలన పరాకాష్ఠకు కొట్టుకుపోయిన గేటుకు నిదర్శనంగా నిలుస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూర్పు మండలాల రైతులుకు వరంగా తెలుగుగంగ కాలువ నిలిచింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెలుగుగంగ ప్రాజెక్టును తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దాంతో తూర్పు మండలాల రైతులకు మహర్దశ పట్టింది. అప్పటి నుంచి శ్రీకాళహస్తితో పాటు పొరుగు నియోజకవర్గ మండలాల్లో భూముల్లో మూడు పంటలు సాగుచేసుకుంటున్నారు. తెలుగుగంగ ఏర్పాటు అయినప్పటి నుంచి ఎప్పటికప్పుడు అవసరమైన మరమ్మతులను ఆయా ప్రభుత్వాలు సాగిస్తూ వచ్చాయి. ప్రత్యేకంగా టీడీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుగంగ వ్యవస్థను అత్యంత పటిష్ఠంగా నిర్వహించేవారని రైతులు బాహాటంగా చెబుతుంటారు. ఈక్రమంలో గత వైసీపీ పాలనసమయంలో తెలుగుగంగ కాలువ నిర్వహణపై నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. నామమాత్రపు మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడంతో అధికారులు అలంకార ప్రాయంగా విధులకు హాజరవుతు మమ అనిపించారు. దాంతో పలు చోట్ల షట్టర్లు, గేట్లకు తుప్పు పట్టి బలహీనంగా మారాయి. తొట్టంబేడు మండలం కల్లిపూడి ప్రధాన తెలుగు గంగ కాలువ నుంచి నాయుడుపేటకు నీరు మళ్లించేందుకు సబ్‌చానల్ ఉంది. దాని నిర్వహణకు మూడు షట్టర్లు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఒక షట్టర్ నీటి ప్రవాహం ధాటికి కొట్టుకుపోయింది. చాలా కాలం నుంచి కనీస మరమ్మతులు జరగక పోవడంతో ఇలా ఒక గేటు బలహీన పడి విరిగిపోయినట్లు స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వచ్చే వర్షాకాలంలోపు తెలుగుగంగ కాలువల షట్టర్ల వ్యవస్థను మరింత పటిష్ఠపరిచేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జనసేన
క్రియాశీల కిట్ల పంపిణీ

వరదయ్యపాళెం, మే 23(ఆంధ్రజ్యోతి): జనసేన గ్రామస్థాయిలో బలోపేత కావడానికి క్రియాశీలక కిట్లు పంపిణీ చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవియాదవ్ మాట్లాడుతూ... గ్రామస్థాయిలో పార్టీలో చైతన్యాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయన్నారు.

తహసీల్దారుకు అభినందనలు

వరదయ్యపాళెం, మే 23(ఆంధ్రజ్యోతి): వరదయ్యపాళెం తహసీల్దారు సుధీర్‌రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో చిరంజీవి ఆయన్ను సత్కరించారు. మండలాభివృద్ధికి సంయుక్తంగా పని చేస్తామన్నారు.

పైపులైను గుంతల పూడ్చివేత



వరదయ్యపాళెం, మే 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గ్యాస్ పైపులైన్ల కోసం తీసిన గుంతలను శుక్రవారం సంబంధిత సంస్థ నిర్వాహకులు ఎక్స్‌కవేటర్‌తో పూడ్చివేశారు. ఈనెల 22న ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'ఈ ట్రాఫిక్ కష్టాలు ఇంకెన్నాళ్లు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన సంబంధిత సంస్థ రోడ్డుకు ఇరువైపులా పైపులైన్ల కోసం తవ్విన గుంతలను పూడ్చివేసింది. సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

నాగరాజునాయుడికి సత్కారం



నాగరాజు నాయుడిని సత్కరిస్తున్న ముసలిపేడు, సరస్వతికండ్రిగ నాయకులు

ఏర్పేడు, మే 23(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగరాజునాయుడిని ఆయన స్వగృహంలో అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్ స్టార్‌కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాలవారికి అండగా ఉండాలని కోరారు. శ్రీనివాసులు, ద విష్ణు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ముసలిపేడు, సరస్వతి కండ్రిగలకు చెందిన టీడీపీ నాయకులు కూడా నాగరాజునాయుడిని సన్మానించారు.

హరిప్రసాద్‌కు సన్మానం



హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యుడు, పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌ను ఆయన స్వగృహంలో శుక్రవారం శ్రీకాళహస్తికి చెందిన ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుపతి జిల్లాలో హస్తకళల అభివృద్ధికి, కళాకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, నాయకులు దండి రాఘవయ్య, కిరణ్‌రాంశెట్టి, గరికపాటి చంద్రశేఖర్, పగడాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి వాహనం వితరణ





కారు తాళాలు అందుకుంటున్న ఈవో - ట్రేలు, గ్రైండర్‌ను అందుకుంటున్న ఆలయ సిబ్బంది

శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయానికి నవయుగ కంపెనీ నిర్వాహకులు రూ.13.50 లక్షల విలువైన బొలేరో వాహనాన్ని వితరణ చేశారు. పరిశ్రమ నిర్వాహకులు శుక్రవారం ఆలయ అధికారులకు ఈ వాహనాన్ని అందజేశారు. ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

లడ్డూ ట్రేలు, గ్రైండర్...

శ్రీకాళహస్తీశ్వరాలయానికి నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం పూడిపర్తికి చెందిన రామచంద్రయ్య, ప్రమీలమ్మ రూ.91వేల విలువైన లడ్డూ ట్రేలు, గ్రైండర్‌ను విరాళంగా అందజేశారు. వాటిని ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

టీటీడీ కల్యాణ మండపం పనుల ప్రారంభానికి కొలతలు



మండపం నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సత్యవేడు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంత మార్కెట్ ఆవరణలో టీటీడీ కల్యాణ మండపానికి సర్వే చేసి కొలతలు వేశారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆదిమూలం ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. సోమవారం భూమిపూజ జరిగేలా పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. సుమారు రూ.2కోట్లతో సర్వే నెం.342/2లో 0.92ఎకరాల్లో టీటీడీ కల్యాణ మండప నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరమశివమ్, చికెన్‌చిన్న, బాలసుబ్రహ్మణ్యం, రాజ, జయశంకర్‌రెడ్డి, శివానందం, నందకిషోర్‌రెడ్డి, మురళినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు రమణ, తహసీల్దారు రాజశేఖర్, డీఈ భాస్కర్, ఏఈ గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల కమిషనర్ మనోజ్‌కుమార్ శ్రీవత్స, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న వారిలో ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించిస్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

సైనిక్ స్కూల్ ప్రవేశానికి అర్హత



గురుసాత్విక - గగన

శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న సరస్వతిబాయి పురపాలకసంఘ ఉన్న పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు సైనిక్ స్కూల్‌లో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జనమాల గురుసాత్విక, ఎస్.గగన ఈనెల 5న దేశవ్యాప్తంగా సైనిక్ స్కూళ్లలో ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో అర్హత సాధించారన్నారు. అర్హత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

8 ఏళ్లు పూర్తయిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ చేయించుకోండి

రేణిగుంట, మే 23, (ఆంధ్రజ్యోతి): మండలంలో 8 ఏళ్లు పూర్తయిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్ చేయించుకోవాలని ఎంఈవో ఇంద్రాదేవి తెలిపారు. శుక్రవారం ఎంఈవో కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఇంద్రాదేవి, రంగనాథయ్య మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు పూర్తయిన హైస్కూల్ ఉపాధ్యాయులు ఈనెల 24 తేదీలోగా, గ్రేడ్ 2 ఉపాధ్యాయులు 27 తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు.

శాస్త్రోక్తంగా శుక్రవారం ఉత్సవం



శ్రీకాళహస్తి, మే 23(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి విశేష ఉత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో జ్ఞానప్రసూనాంబిక అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో ప్రాకారంగా ప్రదక్షిణ చేసి తిరిగి కొలువు తీర్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వేడుకగా
పద్మావతమ్మ ఊంజల సేవ

నారాయణవనం,మే 23(ఆంధ్రజ్యోతి): నారాయణవనంలో కొలువై ఉన్న కల్యాణ వెంకన్న ఆలయంలో పద్మావతి అమ్మవారి ఊంజల సేవను శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు శుక్రవారం సందర్భంగా నిత్య కైంకర్యాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని నూతన పట్టువస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చారణతో ఊంజల సేవను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, శ్రీనివాసరాఘవ భట్టాచార్య, సిబ్బంది పాల్గొనగా ఆలయాధికారి నాగరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన జడ్పీటీసీ సభ్యుడు



నారాయణవనం, మే 23(ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా అధ్యక్షుడు, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహయాదవ్‌ను ఆయన నివాసంలో నారాయణవనం జడ్పీటీసీ సభ్యుడు సుమన్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింహయాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు.

పనులకు వెళ్లి కూలీ అదృశ్యం

సత్యవేడు, మే 23 (ఆంధ్రజ్యోతి): కూలి పనులకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్ఐ ఓ.రామస్వామి తెలిపిన వివరాలు... సత్యవేడు పట్టణం పల్లపు వీధికి చెందిన పెయింటర్ పురుషోత్తం, పట్టణానికి చెందిన మరో నలుగురితో కలిసి మే 1న పెయింటింగ్ పనుల నిమిత్తం చెన్నై సమీపంలోని రెడ్‌హిల్స్‌కు వెళ్లాడు. పురుషోత్తంతో పాటు వెళ్లిన నలుగురు పనులు ముగించుకుని వారం క్రితం ఇళ్లకు చేరుకున్నారు. పురుషోత్తం రాకపోవడంతో ఆయన భార్య మల్లీశ్వరి మిగతా కూలీలను భర్త గురించి వాకబు చేసింది. పురుషోత్తం తమకన్నా ముందే వచ్చేశాడని చెప్పడంతో పలు చోట్ల విచారించింది. ఆచూకీ తెలియక పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రలోభాలకు లొంగకుండా గమ్యాన్ని చేరుకోండి

రేణిగుంట, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినిలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా గమ్యానికి చేరుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హైమావతి చెప్పారు. శుక్రవారం అన్నాస్వామిపల్లి, ఇంద్రనగర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కిశోర వికాసంపై బాలికలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎం ఆనంద్ కుమారి, అంగన్‌వాటీ కార్యకర్తలు గురమ్మ, కోమల, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618709, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411596, శ్రీకాళహస్తి - 9985411596

తుడా అప్రూవల్ ప్లాట్లు
తిరుపతి టు నాయుడుపేట నేషనల్ హైవే దగ్గర, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు మరియు ఫామ్ హౌస్ ప్లాట్లు అంకణం రూ. 10 వేలు మాత్రమే. డైరెక్ట్ ఓనర్. కె.వెంకటాద్రి, ఎం.డి., సెల్ : 99085 37563
AJT - 1259

WANTED
Wanted Front Office Manager, Account Manager, Room Boys, Hotel Sunil Krishna, Old Tiruchanoor Road, Tirupati, Cell: 80999 80999, 88866 02345
AJT-215565

PLOT FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవ్డ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర 8096783848.
AJT - 1240

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237564

LEASE/ RENT
COMMERCIAL BUILDING for Lease/ Rent 6426 Sq.Ft.. Near Ramanuja Circle, Tirupati. Cell: 98850 85025
AJT - 1219

CHANGE OF SURNAME
I, Attikayala Subramanyam (Old Name) S/o Atthikayala Muni Ramaiah, R/o D.No:3-9, Subbaiah Colony, Avilala, Tirupati (Rural), 517507, Tirupati District, Andhra Pradesh. I declared that I have changed my Surname as ATTHIKAYALA SUBRAMANYAM (NEW NAME).
AJT-1258

CHANGE OF NAME
I, Muddireddygari Damodaram Reddy S/o Muddireddygari Narayana Reddy, D.No:22-6-54, MDR Palace, Akkarampalli, Tirupathi Dist., A.P - 517501. I have Changed my Name to MUDDIREDDYGARI DAMODARA REDDY, S/o Muddireddygari Narayana Reddy (New Name). Henceforth I will be Known as MUDDIREDDYGARI DAMODARA REDDY.
AJT-1257

WANTED
తిరుపతి, ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు స్త్రీలు కావలెను. అర్హత 10th క్లాస్ ఆ పైన ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎయిర్ బైపాస్ రోడ్డు. ఆకర్షణీయమైన జీతం సంప్ర. : 97031 44467, 97031 44468.
AJT - 239859

PLOT FOR SALE
చంద్రగిరి టౌన్‌లో, తుడా అనుమతి పొందిన స్వర్ణముఖి నగర్‌లో 2736 చదరపు అడుగుల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. : 72004 71656
AJT - 4610

CHANGE OF NAME
★ I, PULAKURTHI KIRAN KUMAR S/o. P. MURALIDAR R/o. 6-33/2, B.D. STREET, PAKALA, CHITTOOR, A.P-517112 Changed my name to P KIRANKUMAR AJH-003188

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, బట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపలడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి